తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం 27 డిసెంబర్ 2024 | పేజీలు-17

## ప్రముఖ పర్యాటక క్షేత్రంగా పర్వతాపూర్








# కమ్యూనిస్టులు ఏకం కావాలి

**సిపిఐ జాతీయ సమితి సభ్యులు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం, బాల నరసింహాలి**

**ఘనంగా సిపిఐ వంద సంవత్సరాల ఆవిర్భావోత్సవం**

**ఎరుపు మాయమైన నాగర్ కర్నూల్**

**ఘనంగా ఉత్సవాలు.. ఆకట్టుకున్న కమ్యూనిస్టుల ర్యాలీ**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

ప్రజల సమస్యలు పరిష్కారం చేసే సమయం ఆసన్నమైందని తద్వారా కమ్యూనిస్టులు అందరూ ఏకం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం బాల నర్సింహా పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఈ డిసెంబర్ 26 నాటికి సరిగ్గా భారతదేశంలో పురుడు పోసుకొని 100 సంవత్సరాలు అవుతున్నటువంటి సందర్భంగా దేశవ్యాప్తంగా సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు శత జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నారు. అందులో భాగంగా గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జిల్లా పార్టీ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యాలయం నుండి ప్రదర్శన ప్రారంభించిన పార్టీ శ్రేణులు నాయకులు నాగర్ కర్నూల్ పట్టణ పురవీధుల గుండా తిరుగుతూ నాగర్ కర్నూల్ బస్టాండ్ ఎదురుగా సిపిఐ జెండాను ఆవిష్కరించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జి అధ్యక్షతన వహించగా,సిపిఐ సభను ఉద్దేశించి జిల్లా కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం,బాల నరసింహ హాజరై, ప్రసంగించారు ఈ సందర్భం,గా ఆయన మాట్లాడుతూ గడిచిన 100 సంవత్సరాలలో భారత రాజకీయ ముఖచిత్రం అనేక వడోదడుకులను ఎదుర్కొందని కులం,మతం, ప్రాంతం,భాష అనేక అంశాలపై ప్రభావితమై దేశంలోని రాజకీయ పార్టీలు అనేక పరిణామాలు సృష్టించాయని కానీ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26వ తేదీన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ నగరంలో పురుడుబోసుకున్న తర్వాత నాటినుండి నేటి వరకు నాడు గద్దర్ విప్లవ వీరుల ఉద్యమ పోరాటాల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని దేశ స్వతంత్ర ఉద్యమంలో వేలాది మంది అమరులను - మిగతా2లో

## మక్తల్ నియోజకవర్గంలో పర్యటించిన కేంద్ర మంత్రి బండి



**వెనకబడిన ప్రాంతాల నిరుపేదల అభ్యున్నతికి అధికారులు చిత్త శుద్ధితో కృషి చేయాలి**

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):**

మారుమూల వెనకబడిన ప్రాంతాల నిరుపేదల అభ్యున్నతికి అధికారులు చిత్త శుద్ధితో కృషి చేయాలని, 2028 సంవత్సరం నాటికి ఆర్థిక ప్రగతిలో భారత్ మూడో స్థానంలో ఉండే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ - మిగతా2లో

## జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలు పెరిగాయి

**రూ 4కోట్ల 50 లక్షల మేరకు సైబర్ క్రైమ్ నమోదు**

**రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**

**ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేస్తాం**

**జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి**



## కమ్యూనిస్టులు ఏకం కావాలి

-మొదటిపేజీ తరువాయి

బలిదానాలు ఇచ్చి రవి అస్తమించని సామ్రాజ్యం అని విర్రవీగిన బ్రిటిష్ సామ్రాజ్య వాదులను తరిమికొట్టడం కోసం జరిగిన స్వాతంత్ర సంగ్రామంలో సిపిఐ అగ్ర భాగాన నిలవడం జరిగింది. భగత్ సింగ్, రాజ్ గురు,సుఖదేవ్, రాంప్రసాద్, బిస్మిల్లా ఖాన్,చంద్రశేఖర ఆజాద్ , చంద్ర రాజేశ్వరరావు, రణధీర్, పిసి జోషి, ఇంద్రజిత్ గుప్తా,ఏబీ వర్ధన్, సురవరం సుధాకర్ రెడ్డి లాంటి అనేకమంది మార్క్సిస్టు మేధావులు ఈ దేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి తమల జీవితాంత ధారపోశారని ఆయన కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అసువులు వాసిన అనేకమంది కమ్యూనిస్టు యోధులకు వాళ్ళు నివాళులర్పించారు ఈ దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం 100 సంవత్సరాలు నవ యువకుల్లాగా ముందుకెళు _న్నటువంటి ఈ శుభ సందర్భంలో దురదృష్టవశాత్తు 60 సంవత్సరాల క్రితం చీలిపోయిన కమ్యూనిస్టు ఉద్యమం మళ్లీ ఏకతాటిపై కొచ్చి దేశంలో కులం మతం ప్రాంతం పేరుతో విద్వేషాలు జరుగుతున్నటువంటి ఈ తరుణంలో ప్రజలు రక్త మాంసాలలో ధారాబోసి సంపాదించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రభుత్వాలు అప్పనంగా ప్రవేటు కంపెనీలకు అప్పగిస్తున్నటువంటి ఈ తరుణంలో వాటి రక్షణ కోసం కమ్యూనిస్టులంతా ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు 18 సంవత్సరాల యువకులకు ఓటు హక్కు కావాలని బ్యాంకుల జాతీయ కరణ ఆర్టీసీ జాతీయ కరణ సంక్షేమ పథకాలు ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్లో విద్యార్థులకు స్కాలర్షిప్పు ముసలి వాళ్లకు వృద్ధాప్యదులకు పింఛన్లు లాంటి సంక్షేమ పథకాలన్నిటికీ శ్రీకారం చుట్టింది కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం 2004లో యూపీఏ ప్రభుత్వంలో భాగ్యస్వములైన కమ్యూనిస్టు పార్టీలు 62 మంది పార్లమెంటు సభ్యుల బలం ఉండి 22 మంది మంత్రివర్గ ఇస్తామని యూపీఏ ప్రభుత్వ పెద్దలు చెప్పిన అది కాదని సమాచార హక్కు చట్టాన్ని గృహహింస చట్టాన్ని ఉపాధి హామీ చట్టాన్ని ఇలా చారిత్రాత్మకమైనటువంటి అనేక ప్రజలకు పోయే కరమైనటువంటి చట్టాలు రావాలని పట్టుబట్టి వాటిని సాధించడం జరిగింది. దేశంలో దున్నేవాడికే భూమి కావాలని స్విచ్ బ్యాంకులో దాచుకున్న బడా బాబుల నల్లధనం అంతా వెలికి తీయాలని పార్లమెంట్లో కలం విప్పింది కమ్యూనిస్టులే అన్నారు ఈ వంద సంవత్సరాల రాజకీయ పోరాట చరిత్రలో 75 సంవత్సరాల స్వతంత్ర భారత పార్లమెంటు వ్యవస్థలో ఎక్కడైనా ఒక్కడైనా కమ్యూనిస్టు ప్రజా ప్రతినిధులు అవినీతికి పాల్పడినట్టు ఒక్క ఆరోపణ లేకపోవడమే కమ్యూనిస్టుల నిజాయితీకి దేశభక్తికి నిదర్శనం అనే వారు పేరు ఉన్నారు మారిన కాలానికి అనుకూలంగా కులం మతం మద్యం సోషల్ మీడియా మత్తులో పడి యువకులు నేటి సమాజమంతా సమాజ స్పృహ కోల్పోయి కేరారిజం మోజులో మనకేంటి అయినటువంటి ధోరణిలో వ్యవహరిస్తున్నారని అలాంటి యువతను తట్టి లేపి వారు ఉన్నటువంటి మద్దుల నిధులను వాడికి సామాజిక బాధ్యత వైపు నడిపించే బాధ్యత ఈ దేశంలో ఉన్న కమ్యూనిస్టులు అభ్యుదయ భావాలపై ఉందని ఈ దేశంలో ఉన్న కమ్యూనిస్టుల్లో పార్టీలను ఏకం కావాలని మావోయిస్టు పార్టీ కూడా ఆయుధాల ద్వారా హింస ద్వారా విప్లవాలు సాధ్యమయ్యే రోజులు పోయాయి కాబట్టి ప్రజల మధ్య ప్రజలకై ప్రజా ఉద్యమాల కోసం ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈ డిసెంబర్ 26 నుండి 2026 డిసెంబర్ 26 వరకు సంవత్సరం పాటు దేశవ్యాప్తంగా అనేక సెమినార్లు ర్యాలీలు బహిరంగ సభలు అనేక అభ్యుదయ కార్యక్రమాలు శతజయంతి ఉత్సవాలు నిర్వహిస్తారని వారు అన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో తెలంగాణ ప్రాంతంలో జరిగినటువంటి అనేక చారిత్రాత్మకమైనటువంటి ఉద్యమాలలో సిపిఐ పాత్ర ఎనలేదు అన్నారు 1947 దేశానికి స్వాతంత్రం వస్తే ఆనాడు దేశమంతా త్రివార్ణ పతాకం రేపలాడుతుంటే తెలంగాణ పల్లెల్లో మాత్రం నిజాం రసాకారు బుష్కరుల చేతుల్లో బంధీలయినటువంటి ఈ తెలంగాణ పల్లెల్లో విముక్తి కోసం నాలుగున్నర వేల మంది కమ్యూనిస్టు యోధుల ఆత్మ బలిదానాలు పది లక్షల ఎకరాల భూమిని పంచి వేలాది గ్రామాలను విముక్తి చేసి తెలంగాణ ప్రాంతాన్ని స్వతంత్ర భారతదేశంలో విలీనం చేసిన గొప్ప చరిత్ర కమ్యూనిస్టు ధర్నా మళ్లీ దశ తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర వాళ్ళ రాజకీయాలకు లోబడి ఇతర జాతీయ పార్టీలు రెండు నాలుకల ధోరణి అవలంబిస్తుంటే ఒక్క జాతీయ పార్టీగా మొట్టమొదటిసారి ఢిల్లీలో తీర్మానం చేసి ఆనాడు ఉన్న 23 జిల్లాల్లో తెలంగాణ ఇవ్వాలని తీర్మానం చేసిన ఏకైక పార్టీ సిపిఐ అని చెప్పారు ఈ జిల్లాలో పారిశ్రామికంగా వెనుకబడ్డ మహబూబ్నగర్ జిల్లాలో పారిశ్రామిక ఏర్పాటు చేయాలని పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని యువతకు ఉపాధి కల్పించాలని జిల్లాలో విద్యావ్యవస్థలో నిర్మించాలని ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అందుకోసం ప్రజలకై వాళ్ళు ఇచ్చిన హామీలను అమలుకై నిత్యం ప్రజల మధ్య ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ఎండి ఫయాజ్ మరో రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య కేశవులు గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ గారు కే ఏసయ్య గారు ఆర్ ఇంద్ర గారు పి విజయ గారు ఈర్ల చంద్రమౌళి గారు పార్టీ జిల్లా సమితి నాయకులు శంకర్ గౌడ్ గారు కృష్ణాజి గారు రవీందర్ గారు బొల్లెద్దుల శ్రీనివాస్ గారు శివశంకర్ గారు బండి లక్ష్మీపతి గారు కిరణ్ గారు ప్రేమ్ కుమార్ గారు ఆలేరు అంజి గారు మధు గౌడ్ ,

ఖాజా, జి కురుమయ్య, మంగంపేట శీను, శ్రీనివాసులు,శివకుమార్ గారు తుపాకుల వెంకటేష్, మల్లయ్య, గోపాల్, కృష్ణయ్య , కేశవులు, రవీందర్ చారి తదితర నాయకులు పెద్ద ఎత్తున ప్రజాసంఘాల నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 8 కోట్లు వసూలు చేసిన మహిళా కానిస్టేబుల్

**కరీంనగర్ :** డబ్బున్న వ్యక్తులతో సాన్నిహిత్యంగా మెలుగుతూ, అనంతరం బ్లాక్ మెయిల్ చేస్తూ పలువురిని ముప్పుతిప్పలు పెట్టి దాదాపు రూ. కోటి వరకు దండుకుంది ఓ మహిళా హోం గార్డు. ఏకంగా పోలీస్ శాఖలో హోంగార్డుగా పనిచేస్తూ వ్యవహరించిన తీరు ఆ శాఖకే కళంకం తెచ్చిపెట్టేలా ఉంది. ఈ సంఘటన సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళ్తే..వేములవాడలో హోంగార్డుగా పనిచేస్తుండగా రాజన్న ఆలయ అనే మహిళ.. అదే జిల్లాలో ఏఈగా పనిచేసి రిటైర్డ్ అయిన శేఖర్తో కొంత కాలం క్రితం పరిచయం పెంచుకుంది. తన భర్త ఆరోగ్యం బాగాలేదని నమ్మబలికి అతని నుంచి రూ. 5లక్షలు వసూలు చేసింది. కొన్ని రోజుల తర్వాత తన డబ్బులు తిరిగి ఇవ్వాలని శేఖర్ అడిగాడు. దీంతో సదరు హోం గార్డు శేఖర్ ఫొటోలు మార్ఫింగ్ చేసి.. వాటి ద్వారా బ్లాక్ మెయిల్కి దిగింది. దీంతో బాధితుడు వేములవాడ టౌన్లో డిసెంబర్ 5న ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది.ఆ తర్వాత వేములవాడ రూరల్ మండలం అనుపురానికి చెందిన పరశురామ్తో లేడీ హోంగార్డు పరిచయం పెంచుకొని ఇలాగే బ్లాక్ మెయిల్ చేసి రూ.45 లక్షలు కాజేసింది. మోసపోయిన పరశురాం అక్టోబర్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్లో ఇద్దరు న్యాయవాదులు కలిసి ఉన్న ఫొటోలను మార్ఫింగ్ చేసి బ్లాక్మెయిల్కు పాల్పడుతూ మరో రూ.15 లక్షలు డిమాండ్ చేయడంతో వేములవాడ

## అల్లు అర్జున్‌కు 11 గండం

**హైదరాబాద్ :** అల్లు అర్జున్ కు నెంబర్ 11 గండం పట్టుకుందని వార్తలు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అసలు ఈ నెంబర్ 11 గండం ఏంటో ఒకసారి తెలుసుకుందాం..ప్రస్తుతం సినీ ఇండస్ట్రీ మొత్తం అల్లు అర్జున్ కేసు గురించే మాట్లాడుకుంటున్నారు. అల్లు అర్జున్ చేసిన ఒకే ఒక్క తప్పు కారణంగా ఇండస్ట్రీ మొత్తం ఆ బరువు మోస్తుందని ఇప్పటికే స్టార్ హీరోల అభిమానులు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే అల్లు అర్జున్ చేసిన తప్పు చేశారని కొన్ని సిసి టీవీ ఫుటేజ్ ను చూస్తే తెలుస్తుంది. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన వల్ల బెనిఫిట్ షోలు తీసివేయడంతో పాటు టికెట్ రేట్లు కూడా పెంచేది లేదు అంటూ తెలంగాణ ప్రభుత్వం బాంబ్ పేల్చింది. ఇక అల్లు అర్జున్ చుట్టు వివాదాలు చుట్టుకున్నాయి. బెయిల్ వచ్చిందని సంతోషపడేలోపు మరొకటి వచ్చి పలకరిస్తుంది. అల్లు అర్జున్ ను వెంటాడుతున్న సమస్యలకు కారణం నెంబర్ 11 అని అంటున్నారు..అల్లు అర్జున్ కు ఒక గండం ఉందని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. అల్లు అర్జున్ మే 11 న నంద్యాల శిల్పా రవికి మద్దతుగా ప్రచారం చేశారు. అప్పటి నుంచి అతన్ని సమస్యలు వెంటాడుతున్నాయి. మెగా ఫ్యామిలీతో విడిపోయాడు. ఆ తర్వాత ఒక్కో వివాదం అతన్ని వెంటాడుతుంది. ఇక ఇప్పుడు సంధ్య థియేటర్ ఘటన జరిగిన తర్వాత పోలీసులు ఆయన్ను 11 న అదుపులోకి తీసుకున్నారు. నిన్న ఆయన్ను పోలీసులు 11 గంటలకే విచారించారు. ఇవన్నీ చూస్తుంటే 11 గండం నిజమే అని ఆయన ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్నారు.

## మక్తల్ నియోజకవర్గంలో పర్యటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

-మొదటిపేజీ తరువాయి

మంత్రి, బండి సంజయ్ కుమార్ అన్నారు. గురువారం కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్,ఎంపీ డీకే అరుణ స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరితో కలిసి రాయికోడ్ గ్రామంలోని అంగన్వాడీ సెంటర్, పల్లె దవఖానతో పాటు మండల పరిషత్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ తమ గ్రామానికి రావడంతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి బిజెపి శ్రేణులతో కార్యకర్తలతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అదేవిధంగా కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ కు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ శాలం, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల పూల మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఎంపీ డీకే అరుణ,మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి ఆయన అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్ వాడీ పిల్లలను ఊరి పేరు,మండలం, జిల్లా పేరు అడిగి వారితో జవాబు రాబట్టారు. సెంటర్ లో ఎంత మంది పిల్లలు ఉన్నారని, అందులో శ్యాం మ్యాం పిల్లలు ఎంతమంది అని టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆట వస్తువులను చూశారు. పిల్లలకి ఇచ్చే పౌష్టికాహారాన్ని పరిశీలించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని టీచర్ ను అడగడంతో ఫర్నీచర్ అవసరమని, నీటి సమస్య ఉందని టీచర్ తెలిపారు. అధికారులకు చెప్పి ఫర్నీచర్ ను సమకూర్చుతానని, నీటి సమస్యను పరిష్కారింప చేస్తామని ఆయన చెప్పారు. వంటగది శుభ్రంగా ఉందని మెచ్చుకున్నారు. గర్భిణీలకు అందించే ఆహారం ఎలా ఉంటుందని ఆరా తీశారు. అక్కడే ఉన్న ఐదుగురు గర్భిణీలకు శ్రీమంతంలో భాగంగా పండ్లు, పసుపు, కుంకుమ,గాజుల కిట్టును అందజేశారు. ఇద్దరు చిన్నారులకు అన్న ప్రాసన చేశారు. కిచెన్ గార్డెన్ లో ఏ ఏ కూరగాయలు పండిస్తారని అడిగారు. పూల మొక్కలను నాటారు. అనంతరం గ్రామంలోని పల్లె దవాఖానాను సందర్శించి రోగులకు ఎలాంటి వైద్య సేవలు అందిస్తారని,రోజుకు ఎంతమంది రోగులు వస్తారని, ఎమర్జెన్సీ పెసెంట్లను ఎక్కడికి రెఫర్ చేస్తారని అడిగి తెలుసుకున్నారు. మందులన్ని అందుబాటులో ఉన్నాయా? అన్ని రికార్డులు సక్రమంగా రాస్తున్నారా లేదా ? ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఎమర్జెన్సీ రోగులను 108 వాహనంలో మక్తల్, జిల్లా ఆసుపత్రికి తరలిస్తామని, రోజుకు 20 మంది దాకా రోగులు వస్తారని, అవసరమైన మదులన్ని ఉన్నాయని వైద్యుడు మంత్రికి తెలిపారు. అనంతరం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జిల్లాకు నవోదయ పాఠశాలను మంజూరు చేయాలని మంత్రి బండి సంజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. అక్కడే ఉన్న ఓ దివ్యాంగుడు కూడా తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చారు. చివరగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు వెళ్ళి అక్కడ విద్యార్థులు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్నీ పరిశీలించారు. పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని? రోజూ మధ్యాహ్న భోజనం%శ్% ఇలాగే పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో వంటగదిని నిర్మింప చేసి,గ్యాస్ స్టవ్ ను ప్రొవైడ్ చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలోనే మీడియాతో మాట్లాడారు. వెనక బడిన ప్రాంతాలను కేంద్రం గుర్తించి వాటిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని దేశవ్యాప్తంగా 112 జిల్లాలలో 500 బ్లాక్ ల మండలాలలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో పర్యటించి ప్రజల బాగోగులు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఎంపిక చేసిన జిల్లాలలోని గ్రామాల్లో కేంద్ర మంత్రులు పర్యటించి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు జరుగుతున్నాయా లేదని పర్యవేక్షిస్తారని ఆయన తెలిపారు. అభివృద్ధి చెందిన మండలాలకు దీటుగా ఆయా గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.

## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సతీమణి స్వర్గీయ శ్రీ శే.శైలజ 4వ వర్ధంతి



**మోమిన్‌పేట్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)**

మోమిన్ పేట మండల కేంద్రంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సతీమణి శైలజ 4వ వర్ధంతి సందర్భంగా వారికి నివాలు అర్పించి న మండల కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా పద్మావతి పల్లె సీమ హాస్టల్ లో విద్యార్థులకు మోమిన్ పెట్ మండల్ అధ్యక్షుడు శంకర్ యాదవ్ మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి కలిసి పల్లె సీమ హాస్టల్లో(అనాథ హాస్టల్‌లో) విద్యార్థులకు బెడ్ షీట్స్ పండ్లు పలాలు పంపిణీ చేయడం జరిగింది. అలాగే మండల కేంద్రంలో గల ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు ఫలాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడుశంకర్ యాదవ్ , మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజూద్దీన్ సుభాష్ గౌడ్ మహంత్ స్వామి సోమరం రవి మాజీ వార్డ్ మెంబర్ ఏ రాజ్ పాషా ఏఎంసి డైరెక్టర్ బంటు వెంకటేశం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎల్ కృష్ణ మండల ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ బందయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాజ్ పటేల్ఈ వెంకటయ్య మండల ఉపాధ్యక్షుడు హాజీ సీనియర్ నాయకుడు మానేయ్యా సత్యనారాయణ గౌడ్ రమేష్ పటేల్ సురేందర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ మంద జగన్నాథం ను పరామర్శించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



**జడ్చర్ల డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)**

అనారోగ్యంతో పంజాగుట్టలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథం ను పరామర్శించారు మాజీ మంత్రి మహబూబ్ నగర్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీ చర్లకొల లక్ష్మా రెడ్డి జగన్నాథంకు అందిస్తున్న చికిత్సనుఆయన ఆరోగ్య పరిస్థితులను ప్రస్తుత కండిషన్ను ఆస్పత్రి వైద్యుడు గంగాధర్ ను అడిగి తెలుసుకున్నారు. మంద జగన్నాథం కు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు ఆయన త్వరగా కోలుకొని ఆయురారోగ్యాలతో క్షేమంగా ఇంటికి రావాలని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడు అభిమన్యు రెడ్డి తదితరులు ఉన్నారు.

# నావంద్గి సొసైటీని అభివృద్ధి పథకంలో ఉంచుతాం

**- మూడు కోట్ల తో అభివృద్ధి పనులు**

**- సొసైటీ చైర్మన్ వెంకటరాంరెడ్డి**

**బషీరాబాద్ డిసెంబర్ 26 ప్రజా జ్యోతి**

నావంద్గి (బషీరాబాద్ ) సొసైటీని అభివృద్ధి పథకంలో ముందు ఉంచుతామని సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నావంద్గి సొసైటీ కార్యాలయంలో గురువారం రోజు సొసైటీ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో సొసైటీ చైర్మన్ వెంకటరామి రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ నవాంద్గి సొసైటీ మూడు కోట్ల అభివృద్ధితో గిడ్డంగులు, ఇతర పనులు జరుగుతున్నాయని, సొసైటీ పాలకవర్గం జనవరి నెలలో గడవు ముగిస్తుంది ఇట్టి అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రివర్యులతో ప్రారంభోత్సవాలు చేయించడం జరుగుతుందని అన్నారు. సొసైటీ డైరెక్టర్లు అందరు సహకరించినందుకు ఇంత అభివృద్ధి పనులు చేయగలిగామని పేర్కొన్నారు. ఈ సందర్భంలో ఎక్మాయి గ్రామానికి చెందిన ఎం లక్ష్మమ్మ నావంద్గి సొసైటీలో సభ్యురాలుగా ఉండేది గత వారం రోజుల క్రితం మరణించడం జరిగింది



ఇట్టి విషయాన్ని తెలుసుకున్న సొసైటీ అధ్యక్షులు, సీఈవో, డైరెక్టర్లు కలిసి గురువారం రోజు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం 6000 రూపాయలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీఈవో బందెప్ప, డైరెక్టర్లు రంగారెడ్డి, గోపాల్ రెడ్డి, అశోక్ గౌతం, శ్రీనివాస్ రెడ్డి, హనుమంత్ రెడ్డి గోపాల్, అనసూయ బాయ్ ,సొసైటీ సిబ్బంది వెంకటయ్య ఫారుక్ ,శేఖర్ ,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలు పెరిగాయి

**-రూ 4కోట్ల 50 లక్షల మేరకు సైబర్ క్రైమ్ నమోదు**

**-రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**

**-ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేస్తాం**

**- జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి**

**తాండూర్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి )**

తాండూర్ సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో గత సంవత్సరానికి కంటే కూడ క్రైమ్ రేటు బాగ తగ్గిందని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం రోజు తాండూర్ సర్కిల్ కార్యాలయాన్ని డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి తో కలిసి తనిఖీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాగాళ్ళ కారంగా రూ 4కోట్ల 50 లక్షల వరకు వ్యక్తిగత ఖాతాల నుండి ప్రజలు పోగొట్టుకున్నట్లు నిర్ధారించామన్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో సైతం మొబైల్ వాడకం అధికంగా పెరిగిపోవడంతో సైబర్ నేరగాళ్లు సైతం అదె స్థాయిలో దోచుకునే పనిలో పడ్డారని ఎస్పీ చెప్పారు. మొబైల్ వాడకంలో అవగాహన లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎంతోమంది ప్రజలకు బ్యాంకు, ఇతర శాఖలకు చెందిన అధికారులమంటూ సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి వ్యక్తిగత సమాచారం సేకరించి బ్యాంకు ఖాతాలో నుండి డబ్బులు దోచుకున్నట్లు గుర్తించమన్నారు. ఎంతోమంది అమాయక ప్రజలతో పాటు చదువుకున్న గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువకులు కూడా మోస పోయి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలనుండి డబ్బులు




దొంగిలించిన కేసులు అధికమయ్యాయని చెప్పారు. తాండూర్ రూరల్ సర్కిల్ పరిధిలో కూడ చాలామంది సైబర్ నెరగళ్ళ మాయమాటలకు మోసపోవడంతో కోటి రూపాయలకు పైగా ప్రజల డబ్బులు పోయినట్లు నిర్ధారణలో తేలిందన్నారు. ప్రజలు ఎవరైనా సైబర్ నేరగాళ్ళ మాటలకు మోసపోయినట్లు గుర్తించినట్లయితే పోలీస్ శాఖ ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 తగిన సమాచారం ఇవ్వడంతో పోగొట్టుకున్న డబ్బులు తిరిగి పొందే అవకాశం ఉందన్నారు. 2022, 23, 24 సంవత్సరాల కంటే కూడ క్రైమ్ రేటు తగ్గిందని గుర్తు చేశారు. అంతేకాకుండా రోడ్డు ప్రమాదాలు డోరి కేసులు ఈ సంవత్సరం తగ్గాయని పేర్కొన్నారు. పోలీస్ శాఖ ద్వారా అనేక గ్రామాలలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కల్పించమన్నారు. సర్కిల్ కార్యాలయంలోని పలు ఫైళ్లను ఆయన తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో తాండూరు డిఎస్పి బాలకృష్ణా రెడ్డి, రూరల్ సీఐ నగేష్, ఎస్సై విఠల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నాలుగు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్న 1962 సిబ్బంది

**మోమిన్ పెట్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి )**

తెలంగాణ రాష్ట్రము లో మూగజీవలకు వైద్యం అందించడానికి నియోజకవర్గానికి ఒకటి చొప్పున ప్రతిష్టాత్మకంగా గత ప్రభుత్వం రాష్ట్ర వాప్తంగా సంచార పశు ఆరోగ్య అంబులెన్సు లను ప్రవేశపెట్టింది. గ్రామీణ ప్రాంతాలలో పాడి పరిశ్రమ అభివృద్ధి, గొర్రెల పెంకుపం మేకల పెంపకం గొల్ల కురుమలటకు బాసటగా, ప్రతి ముగ జీవికి సకాలంలో వైద్యం అందించి వాటిని కాపాడడానికి తెలంగాణ రాష్ట్రం వాడి పరిశ్రమ అభివృద్ధిలో దేశంలో ప్రథమ స్థానం నిలిపే విధంగా అట్టహాసంగా చేపట్టిన రైతులకు భరోసానిచ్చే పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. అందులో పనిచేసే సిబ్బందికి నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదు. వెటర్నరీ డాక్టరు, ఐశ్వర్య, డ్రైవరు, ఒక అటెండర్ ఉంటారు. వారికి నాలుగు నెలల జీతాలు అందడం లేక వారి పూట గడిచే వీలు లేదు. వారి ఇబ్బందులు వర్ణనా రాహితం. జీవీకే యాజమాన్యానికి సకాలంలో నిధులు విడుదల చేసి. సిబ్బందిని ఇబ్బంది కలగకుండా చూడాలని వారి కోరుతున్నారు. గతంలోని వేతనాల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నప్పుడు వారు మెరుపు సమ్మెకు దిగి ప్రయత్నంలో అర కొర ఒకటో రెండో నెల జీతాలు వేసి వారిని మభ్యపరిచారు. కానీ ఇప్పటి పరిస్థితి అలాగ లేదు అన్ని నిత్యావసర సరుకులు ధరలు పెరగడం తో. రెక్క ఆడితే డొక్కా ఆడని పరిస్థితి లో ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని



నిధులు విడుదల చేయాలని సిబ్బంది కోరుతున్నారు. మా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. అప్పుల బాధలు ఎక్కువ అవుతున్నాయి అని సిబ్బంది తెలిపారు. ప్రభుత్వం మూగజీవాల పట్ల అందులో పని చేసే సిబ్బంది పట్ల. వారి ఆవేదనను అర్థం చేసుకొని అందులో పనిచేసే సిబ్బంది చలిచాలని

# ఘనంగా ఏసుక్రీస్తు పుట్టినరోజు వేడుకలు

మోమిన్ పెట్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)

మోమిన్ పెట్ మండల్ దుర్గం చెరువు గ్రామంలో వధువు సంఘ చర్చ్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ పండగ వేడుకలు వేడుకల్లో భాగంగా సంఘ కాపరి రాజీవ్ మరియు సంఘ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొని ఏసుక్రీస్తు యొక్క పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు గ్రామంలో ఏసుక్రీస్తు జన్మదినం గురించి దైవ సేవకుల ద్వారా గ్రామంలో సువార్త ప్రకటించడం జరిగింది ఏసుక్రీస్తు జన్మించాలని దేవుని వాక్యాన్ని గ్రామస్తు లకు తెలియజేయడం జరిగింది గ్రామ పెద్దలు సంకస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది కులమత బేధాలు లేకుండా ఐక్యత కలిగి మందిరం వద్దకు వచ్చి దేవుని వాక్యాన్ని విని చిన్నపిల్లలు చేసే ఆటపాటలతో గ్రామస్తులు ఎంతో సంతోషపడ్డారు సంఘ పెద్దలు గ్రామ పెద్దలకు సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది క్రిస్టమస్ తాత చేతుల మీదిగా బహుమతులు ఇవ్వడం జరిగింది వధువు సంఘ పెద్దలను గ్రామస్తులు ఎంతో అభిమానించారు వారు చేసే కార్యక్రమాలను గ్రామ పెద్దలు గ్రామస్తులు దేవుని మహిమ పరిచారు దుర్గం చెరువు గ్రామ ప్రజలందరికీ ఏసుక్రీస్తు జన్మించిన సందర్భంగా గ్రామంలో ప్రతి ఒక్కరికి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది అని తెలిపారు దైవ సేవకుల దార తెలుసుకున్నామని గ్రామ పెద్దలు గ్రామస్తుల వద్ద చెప్పడం జరిగింది దుర్గం చెరువు గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ వధువు సంఘం ప్రార్థన మందిరం హారం లోకి వచ్చి దైవ సేవకులు చెప్పే వర్తమానాన్ని విని గ్రామస్తులు దేవుని వర్తమానాలు విని దేవుని నామాన్ని మహిమ పరిచారని దుర్గం చెరువు గ్రామ ప్రజలు చెప్పడం జరిగింది.




# స్నేహ చికెన్ పరిశ్రమ దుర్మార్గాలపై విచారణ జరపాలి

- పర్యావరణ కాలుష్యం, పంటలు నాశనం
- స్థానికులకు ఉపాధి కరువు.. ఒకే కులం వారికి చేయూత
- బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :

ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ భూ కబ్జాలు, జల దోపిడీతో దౌర్జన్యం చేస్తూ వాయు కాలుష్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్నేహ చికెన్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో స్థానిక రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ.. మహబూబ్ నగర్, వనపర్తి జిల్లాల సరిహద్దు ప్రాంతంలో కొన్నేళ్ల క్రితమే స్నేహ చికెన్ ఫౌల్ట్రీ పరిశ్రమను స్థాపించారని, చిన్నగా ప్రారంభమైన ఈ కంపెనీ ఇప్పుడు తన పరిధిని విస్తృతం చేసుకున్నదన్నారు. పెద్దమందడి మండలం వెల్టూరు శివారులోని 22/1 లో ప్రభుత్వ భూమిని స్నేహ చికెన్ పరిశ్రమ ఆక్రమించి, అక్కడ కొన్ని నిర్మాణాలు కూడా చేపట్టిందని ఫిర్యాదు చేస్తే అధికారులు సర్వే నిర్వహించి రికార్డులు పరిశీలించిన తర్వాత వెల్టూరు శివారులోని సర్వే నెంబర్ 22/1లో 1.25 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని నిర్ధారించి, ప్రభుత్వ భూమిని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను ఎందుకు తొలగించకూడదో.. వివరణ ఇవ్వాలని స్నేహ చికెన్ కంపెనీ ఎండీ రాంరెడ్డికి ఫిబ్రవరి 28, 2024 న నోటీసులు జారీ చేశారన్నారు. నోటీసులు జారీ చేసి 10 నెలలు గడుస్తున్నా వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలన్నారు. స్నేహ చికెన్ కంపెనీ భీమా రెండో దశలో అంతర్భాగంగా నిర్మించిన శంకర్ సముద్రం రిజర్వాయర్ నుంచి రోజుకు 10 లక్షల లీటర్ల చొప్పున కంపెనీ, అలాగే అందులో ఉండే క్వార్టర్స్ గృహ అవసరాలకు తరలించుకునేందుకు అనుమతి తీసుకున్నదని, ఈ నీటి తరలింపు సంవత్సరంలో 0.01289 టీఎంసీలను మించకూడదనే నిబంధన ఉన్నప్పటికి స్నేహ కంపెనీ దౌర్జన్యంగా అధికంగా నీటిని తరలిస్తోందని ఆరోపించారు. తాగునీటికి నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకోకుండా ప్రభుత్వ నిభందనలు తుంగలో తొక్కి డెడ్ స్టోరేజీలో కూడా దౌర్జన్యంగా పరిశ్రమకు తీసుకెళ్లారని మండిపడ్డారు. పర్యావణానికి తూట్లు... అధికారుల అండదండలు ప్రజాప్రతినిధుల అభయ హస్తంతో స్నేహ ఫార్మ్స్ యాజమాన్యం రెచ్చిపోతుందని, పర్యావరణ నిబంధనలకు తూట్లు పొడుస్తూ...స్నేహ ఫార్మ్స్ నుంచి వచ్చే వ్యర్ధ పదార్థాలు పొలాలలో వదలడంతో అవి పెద్దమునగల్ చేడు వాగులో కలిసి కలుషితమై సరళసాగర్ మీదుగా రామన్ పాడు డ్యామ్‌లోకి వెళ్తున్నాయన్నారు. కావున ప్రభుత్వ నిభందన లకు తూట్లు పొడుస్తూ ప్రజల జీవితాలలో చెలగాటమాడుతున్న స్నేహ కంపెనీని మూసి వేయాలన్నారు. పరిశ్రమ స్థాపన కొసం అన్ని వర్గాల రైతులతో భూములు తీసుకొన్న యాజమాన్యం, తమ పరిశ్రమ నుంచి వచ్చే చికెన్ ను అందరికీ అమ్ముకుంటున్న యాజమాన్యం ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో మాత్రం ఒకే కులం వారికి మంచి ఉద్యోగాలు కల్పిస్తూ పేద వర్గాలను విస్మరిస్తూ అరకొర అవకాశాలు కల్పిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు రమేష్ సాగర్, చాకలి రమేష్, అంజన్న యాదవ్,మహేందర్ నాయుడు, మ్యాదరి రాజు, దేవర శివ, కుర్వ నరసింహ, శాఖ కొండన్న, గండి చంద్రయ్య, మూలమల్ల రాములు, రాజేష్, బోయ వినయ్, బోయ దాసు, పీటర్ తదితరులు పాల్గొన్నారు.



# విజయ ఆయిల్ మిల్ లో 300 వందల బస్తాలను దొంగలించిన:గుర్తుతెలియని వ్యక్తులు

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 26:

ఎర్రవలి మండలం బీచుపల్లి నందు విజయ ఆయిల్ మిల్ లో పనిచేస్తున్న తిరుపతయ్య తెలిపిన వివరాలు ప్రకారం తెలంగాణ ప్రభుత్వం వారు ఇట్టి మిల్లుకు అలాట్ చేసిన సీఎంఆర్ ధాన్యంను అందాదా 1,50,000/-(40kg) బ్యాగులు నిల్వవుంచారు. వీటిని మిల్లింగ్ చేసి తిరిగి ప్రభుత్వానికి డెలివరీ చేసేవాని.అయితే మిల్లులో గుమస్తాగా పనిచేస్తున్న డి. తిరుపతయ్య అను వ్యక్తి తేదీ 25.12.2024 నాడు తెల్లవారుజామున 04:00 గంలకు ఫోన్ చేసి గోదాం యొక్క షెటర్ తెరుచుకొని ఉంది అని ఇటిక్యాల ఎస్ ఐ.వెంకటేష్ కి అందాదా 300 బ్యాగుల ధాన్యం కనిపించడం లేదు ఇట్టి ధాన్యని ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగలించారాని ఫోన్ ద్వారా తెలుపగ నేను వెళ్లి చూడగా 300 బస్తాలు కనపడలేదు అని తేదీ 25.12.2024 నాడు విజయ ఆయిల్ మిల్లులో సాయి గోపాల ఇండో టెక్ ప్లాంట్ ప్రొప్రేటర్ గా పనిచేస్తున్న డి.హరినాథ్ పి.ఎస్.నందు పిర్యాదు ఇవ్వగా ఎస్ ఐ.వెంకటేష్. ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయనైనది.




## జడ్చర్లలో కేంద్రమంత్రి బండి సంజయ్ కు బిజెపి శ్రేణులు ఘన స్వాగతం



జడ్చర్ల డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)

నారాయణపేట పర్యటనలో భాగంగా జడ్చర్ల మీదుగా వెళ్తున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు గురువారం జడ్చర్ల పట్టణంలోని ఫ్లైఓవర్ వద్ద బిజెపి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు పార్టీ శ్రేణులను చూసి మంత్రి కారు దిగారు మంత్రి బండి సంజయ్ తను కేంద్ర సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా జడ్చర్లకు చేరుకోవడంతో పార్టీ శ్రేణులు శాలువాలు పూల దండలతో సన్మానం చేపట్టారు. జడ్చర్ల మీదుగా తాను పాదయాత్ర చేసినప్పుడు జడ్చర్ల పార్టీ శ్రేణులు కార్యకర్తలు తన పాదయాత్రకు మద్దతుగా నిలిచి పాదయాత్ర విజయవంతం చేశారని బండి సంజయ్ గుర్తు చేశారు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు స్వాగతం పలికిన వారిలో బిజెపి పట్టణ అధ్యక్షుడు సామల నాగరాజు జిల్లా నాయకులు ప్రతాపరెడ్డి బాలవర్ధన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మిడ్జిల్ మండల బిజెపి అధ్యక్షుడు నరేందర్ ఊరుకొండ బిజెపి నాయకులు నిరంజన్ తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా క్షమాపణ చెప్పాలి

ఎంఐఎం పార్టీ ఝరాసంగం మండల అధ్యక్షులు షేక్ రబ్బాని

జహీరాబాద్, డిసెంబర్ 26( ప్రజా జ్యోతి న్యూస్)



పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బాబాసా హెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా భారత జాతికి, పార్ల మెంటుకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంఐఎం పార్టీ ఝరాసంగం మండల అధ్యక్షులు షేక్ రబ్బాని మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీంరావు అంబేద్కర్ మన యొక్క హీరో అని బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అహంకార పూరితంగా చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగం పట్ల, రాజ్యాంగ నిర్మాత పై నాయకులకు ఉన్నటువంటి విద్వేషానికి అద్దం పట్టే విధంగా ఉన్నాయని ఆయన దుయ్య బట్టారు. పార్లమెంటులో భారత రాజ్యాం గానికి ఇది ఘోర అవమానంగా జాతి భావిస్తుందని అన్నారు. ఈ దురుద్దేశ పూర్వక వ్యాఖ్యలు అట్టడుగు వర్గాలైన దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ ప్రజల మనోభావాలపై దాడి చేసినట్లే అని అన్నారు. అధికారంలో దగ్గరుండి ఒక రాజ్యాంగ నిర్మాతని, రాజ్యాంగాన్ని అవమాన పరుచుతే, దీనిని చూస్తూ ప్రజలు ఊరు కోరు, తప్పని సరిగా ప్రజలు తగిన బుద్ధి చెబుతారు అని హెచ్చరించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతను అవహేళన చేస్తూ, రాజ్యాంగాన్ని అమలు చేయాలసిన వారే, అధికారంలో ఉండి, రాజ్యాంగంపై, నిర్మాత పై హేళన చేశారు అని విమర్శించారు. ప్రపంచదేశాలు అత్యున్నతంగా భావించే మన రాజ్యాంగం ప్రపంచంలో అతి పెద్ద ప్రజ స్వామ్య రాజ్యాంగం అని తెలిపారు. పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్‌ను అవమానించినందుకు అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలని, తన మంత్రి పదవి నిర్వహించే అర్హత కోల్పోయాడని,తక్షణమే రాజీనామా చేయాలి అని చకిలం రాజేశ్వర రావు డిమాండ్ చేశారు.

# యువతకి ఆదర్శనీయం..కేవల్ కిషన్

**– సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కదారి నాగరాజు**



**నర్సాపూర్(ప్రజాజ్యోతి)**

కమ్యూనిస్టు నేత మెదక్ జిల్లా ముద్దుబిడ్డ కామ్రేడ్ కేవల్ కిషన్ నేటి యువతరానికి ఆదర్శనియమని సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు అన్నారు. కేవల్ కిషన్ 63వ వర్ధంతి సందర్భంగా గురువారం నర్సాపూర్ లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం పరితపించిన పోరాట యోధుడు కేవల్ కిషన్. పెత్తనదార్లకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి ప్రజల పక్షాన నిలబడి కొట్లాడిన వ్యక్తి అని పేర్కొన్నారు. దున్నేవాడికే భూమి కావాలని భూ పోరాటాలు విస్తరంగా నిర్వహించారాని గుర్తుచేశారు. పోరాటాల్లో భాగంగా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను చైతన్యం చేస్తూ పాలకులకు శత్రువులుగా మారిన కేవలం కిషన్ ను అప్పటి పాలకులు రోడ్డు ప్రమాద రూపంలో హత్యచేశారని అన్నారు.ఆయన చిన్న వయసునుండే ప్రజలకోసం పోరాటాలు నిర్వహించడం నేటి యువతకు ఆదర్శనంగా నిలిచారాని గుర్తుచేశారు. ఆయన స్ఫూర్తిగా నేటి యువత ప్రజలకోసం, సమాజంకోసం ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూషణం, రాజు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# లతాస్ బ్యూటీ అకాడమీ ను ప్రారంభించిన

**– డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపూర్ శివకుమార్**



**జహీరాబాద్ డిసెంబర్ 26( ప్రజా జ్యోతి న్యూస్)**

సంగారెడ్డి జిల్లా గురువారం నాడు నిర్వహించిన మల్కాపురం శివకుమార్ చేతుల మీదగా లతాస్ బ్యూటీ అకాడమీ రెండవ బ్రాంచ్ సంగారెడ్డిలో ప్రారంభించారు. లతాస్ బ్యూటీ అకాడమీ జహీరాబాద్ లో గత మూడేళ్లుగా ఎంతగానో అద్భుతంగా ముందుకు వెళుతూ 300 మంది విద్యార్థు లను బ్యూటిషన్ లాగా తీర్చిదిద్దారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉచితంగా కూడా వీలు శిక్షణను కూడా నేర్పించారు. అందుకుగాను మల్కాపురం శివకుమార్. లతాస్ బ్యూటీ హాఫ్ ఫౌండర్లతా రవికుమార్ ను అభినందిస్తూ సంగారెడ్డిలో నూతనంగా ప్రారంభించిన లతా బ్యూటీ అకాడమీ ఇంకా ఎంత గానో అద్భుతంగా ముందుకు వెళ్లాలని వారు కొనియాడారు. ఈ కార్య క్రమానికి సంగారెడ్డి జిల్లా వీరసేవ లింగాయత్ ప్రముఖులు ఇప్పపల్లి నర్సింలు జయప్రకాష్. కొంగ రాజేశ్వర, బుగ్గన్న, మల్లికార్జున్, ప్రశాంత్, సంతోష్. నవీన్, అలాగే మహిళా విభాగం అధ్యక్షులు అరుణ, శారద, వసంత రాణి, పూర్వ విద్యార్థులు ప్రస్తుత తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రముఖ పర్యాటక క్షేత్రంగా పర్వతాపూర్

**–కోటి రూపాయలతో మైసమ్మ దేవస్థానం అభివృద్ధి కి సహాయ సహకారం అందిస్తా :- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి**



**జడ్చర్ల డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)**

ప్రకృతి రమణీయమైన పర్వతాపూర్ అటవీ ప్రాంతంలో వెలసిన మహిమాన్విత మైసమ్మ దేవత ఆలయాన్ని ప్రముఖ పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. గురువారం రోజు నియోజకవర్గంలోని నవాబుపేట మండల పరిధిలో ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన దేవాలయం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమక్షంలో ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి నూతన సంవత్సర పాలకవర్గం చైర్మన్ గా నియమితుడైన తిప్పిరెడ్డి జగన్మోహన్ రెడ్డితో పాటు మిగతా 13 మంది పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్. రాంచంద్రయ్య అధ్యక్షతన నిర్వహించిన సన్మాన సభలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీ మేరకు దేవాలయాన్ని తన సొంత నిధులు కోటి రూపాయలతో దేవాలయాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. అటవీ శాఖ ఆధీనంలో ఉన్న భూమిలో సుమారు 5 ఎకరాలు కేంద్ర పర్యాటక శాఖ ద్వారా పొంది ఆలయానికి కేటాయింపజేసిన తర్వాత సంబంధిత పర్యాటక,దేవాదాయ శాఖల మంత్రులను ఆలయానికి ఆహ్వానించి వారి ఆధ్వర్యంలో ముమ్మరంగా అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించి ప్రముఖ పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. ఆలయ పరిసరాలను అహ్లాదకరంగా తీర్చి దిద్దడంతో పాటు అమ్మ వారి దర్శనానికి వచ్చే భక్తులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతోనే తాను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని, ఆ దేవత రుణం తీర్చుకోవడం కోసం ఆలయాన్ని అత్యంత శీఘ్రంగా అభివృద్ధి చేస్తానని అన్నారు. గతంలో ఆలయం పాలకవర్గ సభ్యులు పాల్పడిన అవినీతిని వెలికితీసి వారికి తగిన శిక్షలు పడే వరకు వదిలిపెట్టనని ఆయన హెచ్చరించారు.అవినీతి రహిత పాలనను అందించడమే తన ధ్యేయమని ఆయన అన్నారు. అంతేకాక బిఆర్ఎస్ నాయకులు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న తర్వాత వచ్చే నూతన సంవత్సరం జనవరి నెలలో గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో నియోజకవర్గంలో అవినీతికి పాల్పడిన వారి చిట్టా విప్పుతానని, అప్పుడు ఆ నాయకులే మాజీ ఎమ్మెల్యే దురాగతాలను అసహ్యించు కుంటారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలోని నాయకు లందరికీ ఒకేసారి పదవులు ఇవ్వడం సాధ్యం కాదని, అందువల్ల దశల వారీగా వారికి పదవులు ఇస్తూ అందరికీ న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దుష్యంత్ రెడ్డి, బంగ్లా రవి, బుక్క వెంకటేశం, కృష్ణయ్య, ఆల్వాల్ రెడ్డి, ఖాజా మైనొద్దీన్, తుల్సిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు రాకతో మానవ జాతికి ఆశీర్వాదలు

**– ఆయన ను ఆరాధించడమే నిజమైన క్రిస్మస్ పాస్టర్ క్రాంతి వర్మ**



**జహీరాబాద్, డిసెంబర్ 26( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని చర్చిలలో బుధవారం క్రిస్మస్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఝరాసంగం మండలం కుప్పా నగర్ గ్రామంలో గల మరనాత విశ్వాస సమాజం మందిర ఆవరణలో పాస్టర్ క్రాంతి వర్మ, సంఘస్తుల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ క్రాంతి వర్మ మాట్లాడు తూ ఇది కేవలం క్రైస్తవుల పండుగ కాదని ఇది గ్లోబల్ ఫెస్టివల్ భూగ్రహం మీద ఉన్నటువంటి మానవజాతి మొత్తానికి ఇది పండగ అందుకే ఒకరికొకరు హ్యాపీ క్రిస్మస్, మెర్రి క్రిస్మస్ అని చెప్పుకుంటున్నారు. బానిసత్వాన్ని వ్యతిరేకించి మానవులంతా సమానమేనని అందరూ దేవుని పిల్లలే అని నిరూపించడం జరిగింది. ఏసుక్రీస్తు పుట్టాడు లేక జన్మించాడు అని చెప్పడం కంటే ఏసుక్రీస్తు వారు వచ్చారు అంటేనే బాగుంటదని ఎందుకంటే ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను ఏ వాక్యమైతే దేవుని వద్ద ఉందో ఏ వాక్యం అయితే దేవుడుగా ఉన్నాడో ఆ వాక్యమే శరీర రూపాన్ని ధరించుకొని కృపా సత్య సంపూర్ణుడుగా యేసుక్రీస్తు మానవ జాతి సంక్షేమం కొరకు వచ్చాడని క్రిస్మస్ అనే పదం క్రిస్టోస్ మాస్ అని రెండు పదాల కలయికని క్రీస్తు అనే పదానికి రక్షకుడు, మాస్ అనే పదానికి పూజించడం అనే అర్థం తో ఉన్న పదాలని ఏసుక్రీస్తు ప్రభువుల వారిని ఆరాధించడమే నిజమైన క్రిస్మస్ అని అన్నారు. రక్షణ పొంది ఆయనను ఆరాధించడమే నిజమైన క్రిస్మస్, భూలో కానికి ఆయన రాకతో మనిషికి ప్రత్యేక గుర్తింపు వచ్చి అనేక ఆశీర్వాదాలు దేవుడి ద్వారా మానవజాతి పొందుకున్నదని ఆశీర్వాదం ఏంటంటే ఈ ప్రపంచం మొత్తం మీద ఎవరైతే తనను అంగీకరించి తన ప్రజలుగా చేర్చబడతారో అ ప్రజలన వారి పాపములనుండి ఆయనే రక్షిస్తాడు. ఎవరైతే ఏసు క్రీస్తుకు తన ప్రజలుగా చేర్చ బడతారో వారందరి యొక్క ఆత్మను ఆయన రక్షిస్తాడని తద్వారా మానవ జాతికి ఆత్మ రక్షణ కలిగి మానవజాతి నిత్యజీవం లో ప్రవేశిస్తారు ఏసుక్రీస్తు రాకతో ప్రపంచ చరిత్రను రెండు భాగాలుగా విభజించి క్రీస్తుశకము, క్రీస్తుపూర్వం అనే పదాల ద్వారా ఒక ప్రత్యేక డేట్ ను లిఖించడానికి అవకాశం కలిగిందని ఈరోజు ఒక మనిషి ఎప్పుడు జన్మించాడనే, అంశాలను రికార్డ్ చేయాలి అంటే కచ్చితంగా ఇది ఈ సందర్భంగా ఉపయోగిస్తారు. మానవ జాతికి తనన తన జీవిత కాలమంతా ఉపయోగించుకోవడానికి రికార్డ్ చేయ బడతానికి వ్యక్తిగత గుర్తింపుని ఏసుక్రీస్తు రాకతో సులభ సాధ్యమైంది ప్రపంచంలో జనాభా లెక్క వచ్చింది. అంతకుముందు మనుషులు జంతువులు పశువులు అన్ని సమానంగానే ఉండేవి ఆయన రాకతో మనిషికి వ్యక్తిగత గుర్తింపు,మానవ జాతికి సమాన విలువను తీసుకొచ్చడు మానవుని యొక్క పాపం, తొలగించి, మానవజాతికి విముక్తి విమోచన కలిగించాడు. అందుకు ప్రతిఫలంగా ఏసుక్రీస్తు చూపినటువంటి మార్గాన్ని అనుసరిస్తూ ఈ లోకంలో ఇతరులకు మాదిరికరంగా ఉందామని అన్నారు. తదనంతరం ఇంకా పెద్దలతో కలిసి క్రిస్మస్ కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు వేడుకల్లో మహిళలు వేసినటువంటి కోలాటం, చిన్నపిల్లల నాటకాలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ క్రిస్మస్ వేడుకల్లో చర్చ్ లే లీడర్ అలిగే రాములు, సంఘ పెద్దలు కొనాదొడ్డి సంగన్న, మ్యాతారి రామయ్య, అశోక్, బుర్రి సంగప్ప, అలిగే అంద్రయ్య, మ్యాతారి శామయ్య, పాపయ్యా, మాజీ సర్పంచ్ సుధాకర్, మాజీ ఉప సర్పంచ్ రవి, సంఘసభ్యులు బాలరాజ్, మొగులన్న, నర్సిములు, యోహాను, విశ్వాసులు పాల్గొన్నారు.

# జైలు పక్షి కవిత మాటలకు విలువ ఏది

ప్రజా జ్యోతి డిసెంబర్ 26

తెలంగాణ మహిళలోకానికి మచ్చ తెచ్చిన లిక్కర్ రాణి అబద్దాల హరీష్ రావు అగ్గిపెట్టె పేరుతో తెలంగాణ వీరుల బలి చేసావ్ పద్మాదేవేందర్ రెడ్డి మెదక్ ను ముంచింది 30 వేల 30 కోట్ల రోడ్డు పనులకు బ్రేక్ వేసింది మంచి మాటలు ప్రజలకు చెప్పండి ఆత్మహత్యలకు ప్రోత్సహించకండి ప్రభుత్వానికి సహకరించండి మీరు చేసిన పనులు నిజాలు తెలపండి తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్ లిక్కర్ కేసులో ఎన్నో నెలలు ఢిల్లీలో జైలు గోడల మధ్య జీవితం గడిపి తండ్రి పరపతితో ప్రజల మధ్య తిరుగుతున్న కవిత తెలంగాణ ఆడపడుచుల గురించి మాట్లాడడం విచిత్రంగా ఉన్నదని తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్ అన్నారు ఆయన తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జైలు పక్షిగా చేసిన అవినీతి కోర్టు గుర్తించి రిమాండ్లో కొన్ని నెలలపాటు పెట్టిన తానేదో తెలంగాణ ఆడపడుచుల తరఫున గొప్ప పని చేసినట్టు తాను నీతికి నిజాయితీకి నిలబడ్డట్లు కల్వకుంట్ల కవిత క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చికి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతులకు మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తున్నదని ఆరోపించడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు తెలంగాణ ఆడపడుచుల పరువును ఢిల్లీ జైలులో తాకట్టు పెట్టిన కవితకు ప్రజల గురించి ప్రభుత్వం గురించి రైతుల గురించి ఆడపడుచుల గురించి మాట్లాడే అధికారం లేదని ఆయన విమర్శించారు రామాయంపేట ను కూడా దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని ఎన్నికల సభల్లో పలుమార్లు చెప్పిన హరీష్ రావు ఏమి అభివృద్ధి చేశాడని మెదక్ నుండి నీళ్ల కోసం వచ్చిన పైపులను తన నియోజకవర్గానికి మళ్ళించుకొని మెదక్ ప్రజలకు ద్రోహం చేసిన తన్నీరు హరీష్ రావు ప్రజాసభల్లో ప్రజా సమావేశంలో ప్రజల మధ్య ప్రజల గురించి మాట్లాడే అర్హత లేదని ఆయన




హెచ్చరించారు అగ్గిపెట్టె దొరకలేదని తాను ఆత్మహత్య చేసుకునే వాడినని అమాయకులను తెలంగాణ ఉద్యమంలో ఆత్మ అర్పణకు ప్రోత్సహించిన హరీష్ రావుకు ప్రభుత్వాల గురించి ప్రజల గురించి రైతుల గురించి మాట్లాడే అధికారం లేదని ఆయన హెచ్చరించారు మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, మెదక్ ఏ కాకుండా రామయంపేట మండలంలోని ఉండి రామాయంపేటకు ఎంతో అన్యాయం చేసిందని ఆయన అన్నారు ప్రజల పోరాటం చేసిన తర్వాతనే రామాయంపేటకు డివిజన్ డిగ్రీ కాలేజ్ ఇచ్చిందన్నారు అంతకుముందు అడిగితే రామాయంపేటకు ఏమి చేయలేని కరాకండిగా చెప్పిన ఆమె ఎన్నికలు రాగానే ప్రజల మెప్పు కొరకు ఎన్నో పోరాటాలకు జవాబుగా మాత్రమే అవి వచ్చాయని ఆయన అన్నారు జాతీయ రహదారుల కోసం 30 కోట్ల రూపాయలు పనులు కాంట్రాక్టర్లను భయపెట్టి పర్సంటేజీ కోసం వేధిస్తే పారిపోయిన కాంట్రాక్టర్ నేడు 30 కోట్ల పనులకు 60 కోట్లు పెరిగాయన్నారు ఈమె కూడా ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు స్వామి కంభంపాటి విప్లవ కుమార్ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జహీర్ ఖాన్ కోనాపూర్ వ్యవసాయ పరపతి సంఘం సభ్యులు మామిడి సిద్ధ రాములు

# నూతన వధూవరులను ఆశీర్వాదించిన ప్రముఖులు

## – ప్రముఖులను ఆహ్వానించిన కాంగ్రెస్ నేత నవీన్ గుప్తా

శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 26 :

మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ వార్డు సభ్యులు ఇసుగారి శ్రీనివాస్ సుశీల దంపతుల కుమారుడు అరుణ్ కుమార్, వైష్ణవి వివాహం జిన్నారం మండలం కొడకంచి గ్రామ శివారులోని అనంత రెడ్డి గార్డెన్లో గురువారం వైభవంగా జరిగింది. ఈ వివాహానికి పలువురు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ వివాహానికి ప్రముఖులు హాజరు కావడంతో, శివ్వంపేట మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా దగ్గరుండి అందరినీ ఆహ్వానించారు. నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, శివంపేట మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్,సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, నాయకులు వారాల గణేష్, గౌరీ శంకర్, బిజిలిపురం సత్తయ్య, మైనార్టీ



నాయకులు దావూద్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు. అలాగే మాదారం, బొంతపల్లి, గుమ్మడిదల గ్రామాలలో జరిగిన వివాహది శుభ కార్యాలకు నవీన్ గుప్తా పిఎన్జి యువసేన తో కలిసి హాజరై నవ దంపతులను ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు కాంగ్రెస్ నేత నవీన్ గుప్తా తో మాట్లాడుతూ త్వరలో శివ్వంపేట గ్రామంలో జరిగే మంత్రుల సభ నిర్వహణ కోసం తనవంతు సహకారం తప్పకుండా అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# భక్తిశ్రద్ధలతో అష్టమ మహామండల పడిపూజ

చేర్యాల ప్రజాజ్యోతి :

పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో స్వామివారి అష్టమ మహామండల పడిపూజ మహోత్సవాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి శకుంతల–ఆంజనేయులు గుప్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాన్ని అర్మూర్ కు చెందిన బాల్యంపల్లి సుబ్బారావు గురుస్వామి వైభవంగా నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్టుకు ఉదయం పంచామృతాభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలోని వేదికపై గణపతి, లక్ష్మిదేవి సమేత అయ్యప్పస్వామి ఉత్సవమూర్తులను సాయంత్రం ఆశీనులు గావించి, ప్రత్యేకంగా అలంకరించారు. పడిపూజలో భాగంగా స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామికి మొక్కలు చెల్లించుకున్నారు. పూజలో అయ్యప్ప



నామస్మరణ, భక్తులు ఆలపించిన భక్తి గీతాల పాటలు ఆకట్టుకున్నాయి. అయ్యప్ప శరణుఘోషతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. మహా మంగళహారతి నివేదన అనంతరం ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో దీక్షధారులకు ,భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు ఆల్పాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో, ఆలయ కమిటీ నిర్వాహకులు, అయ్యప్ప స్వాములు,భక్తులు పాల్గొన్నారు.

# సిర్గాపూర్ పోలీస్ స్టేషన్లో ఉమెన్ బ్యారక్ ప్రారంభించిన డిఎస్పి

సిర్గాపూర్ డిసెంబర్ 26(ప్రజాజ్యోతి):




సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ పోలీస్ స్టేషన్లో ఉమెన్ బ్యారక్ ను డిఎస్పి వెంకట్ రెడ్డి గురువారం ప్రారంభించారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్లో ఉమెన్ బ్యారక్ ఏర్పాటు చేసినట్లు డిఎస్పి చెప్పారు. ఈ కార్య క్రమంలో కంగ్టి సిఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సై వెంకట్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా చైర్మన్ గా విజయెందర్ లివింగ్ స్టన్

## – పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

మెదక్ ( ప్రజాజ్యోతి )



పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐఎన్టియూసి) మెదక్ జిల్లా నూతన కార్యవర్గాన్ని గురువారం మెదక్ పట్టణంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా చైర్మన్ గా వై.విజయెందర్ లివింగ్ స్టన్, కో కన్వీనర్ గా రాజిరెడ్డి, జిల్లా కోశాధికారి గా సుగుణాకర్, జిల్లా కో చైర్మన్ లు గా దిగంబర్,రమేష్, శ్రీనివాస్, మధుమోహన్, లిల్లీ గ్రేసీ, సునంద, శోభారాణి, మహమ్మద్ అలీ, జిల్లా కో కన్వీనర్ లుగా కృష్ణవేణి, పల్లవి,రాజమణి, మరియ,శ్రీనివాస్, రాణి, వంశీదర్ రెడ్డి, తన్వీర్ సుల్తానా,కృష్ణాగౌడ్, మహమ్మద్ షఫీ,యాదయ్య, ఈశ్వర్ గౌడ్, తులసి లను ఎన్నుకున్నట్లు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ సుందర్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన జిల్లా చైర్మన్ విజయెందర్ లివింగ్ స్టన్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్ర నాయకత్వానికి, తమ కార్య వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# పేదింటి పెండ్లికి పుస్తే మెట్టెలు అందజేసిన నవీన్ గుప్తా



శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 26

శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన పెద్ద కోళ్ల శివలక్ష్మి అశోక్ దంపతుల కుమారుడు పెద్దకోళ్ల నవీన్ వివాహానికి పుస్తె మెట్టెలు అందజేసి ఆశీర్వదించిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,ఈ సందర్భంగా నవీన్ గుప్తకు ధన్యవాదాలు తెలియ జేసిన పెద్ద కోళ్ల కుటుంబ సభ్యులు, ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వరాల గణేష్, బిజిలిపురం సత్తయ్య, వంజరి గౌరీ శంకర్, కములయ్య గారి వెంకటేష్, మైనార్టీ నాయకులు దావుద్, కమలయ్యగారి రాములు, మెతుకు మల్లేష్, బాసంపల్లి ప్రభు లింగం గౌడ్, వెంకటేష్, ఈసారపు శ్రీనివాస్ గౌడ్ నారాయణ, మహమ్మద్ సోను, శేషని మల్లేష్, సంగని భరత్, ఆంజనేయులు, ఎస్సీ నాయకులు పెద్ద కోళ్ల బిక్షపతి, విక్రమ్, ఎర్రోళ్ల పోషం, మైపాల్, దుర్గమ్మ, తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రాముడే ఆదర్శం, రామ నామమే శాశ్వతం

**భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**



రాయపోల్ డిసెంబర్ 26 ప్రజా జ్యోతి

రామ నామమే శాశ్వతమని నమ్మి నిర్విరామంగా రామకోటి రామరాజు గారు చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు అమోఘమని వారిని చూడాలని గురువారం నాడు బెంగుళూర్ నుండి సూర్యనారాయణ రావు భక్తుడు వచ్చారు. అనంతరం అద్దాల మందిరంలో కొలువైన సీతారాములను పూజించారు. వారికి శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు గారు భద్రాచల సీతారాముల శేష వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేశారు.

## ఉద్యమ నాయకుని అరెస్టు సిగ్గుచేటు : నూనె కుమార్



ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :

తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి సమైక్యాంధ్రుల పాలనలో ఎన్నో కేసులను ఎదుర్కొని అలుపెరుగని పోరాటం చేసిన పేద బడుగు బలహీన వర్గాల నేత, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని, ఇది కాంగ్రెస్ పార్టీ అరాచక పాలనకు నిదర్శనమని బారాస కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూనె కుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక డైవర్షన్ రాజకీయాలు చేస్తూ, పది రోజులకు ఒకరిని అరెస్టు చేస్తున్నారే తప్ప ప్రజల కోసం చేసిందేమీ లేదనీ ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణానికి సైతం తెగించి పోరాడిన నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అని అలాంటి వ్యక్తిని అక్రమ కేసులతో అరెస్టు చేస్తే భయపడే వ్యక్తిత్వం ఆయనది కాదని, కెసిఆర్ అప్పగించిన ఏ పని అయినా సమర్థవంతంగా నిర్వహించడంలో శ్రీనివాస్ ముందుంటారనీ,ఓర్వలేకనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించి అక్రమంగా అరెస్టులు చేస్తోందని అన్నారు. ఇకనైనా అక్రమ కేసులతో నాయకులను అరెస్టు చేయడం మానేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేకుంటే ప్రజా స్వామ్యంలో ప్రజలతో శిక్ష తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో యువజన విభాగం అధ్యక్షులు చిక్కుడు భాను, ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లె బాబు,ఎస్టీ సెల్ అధ్యక్షులు కెమ్మసారం శ్యామ్, మైనార్టీ నాయకులు ముగ్దుమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

**– సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్**

చేర్యాల ప్రజాజ్యోతి :

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కి వంద సంవత్సరాల సుదీర్ఘమైన పోరాట చరిత్ర గలిగిన ఏకైక పార్టీ సీపీఐ మాత్రమేనని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. సీపీఐ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం చేర్యాల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సిపిఐ పతాకాన్ని ఆవిష్కరించి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చేర్యాల మండల కేంద్రంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. దేశంలో వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీలు కాంగ్రెస్, సీపీఐ మాత్రమేనన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టు యోధులు అనేక మంది త్యాగాలు చేశారని, జైలుకెళ్లారని, ప్రాణాలు సైతం తృణపాయంగా అర్పించారని చెప్పారు. భూమి కోసం, భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం పార్టీ అనేక పోరాటాలు చేసిందన్నారు. నేటికీ కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర ఉద్యమాలు చేస్తోందని తెలిపారు. దున్నేవాడికే భూమి కావాలని 10 లక్షల ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేసి 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణం త్యాగం చేసిన గొప్ప చరిత్ర సిపిఐకి మాత్రమే ఉందన్నారు. నిరంతరం స్థానిక సమస్యలతో పాటు అన్ని వర్గాల ప్రజల తరపున పోరాటాల నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాల నిర్వహించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, పొన్నబోయిన మమత, కుడిక్యాల బాల్ మోహన్, గూడెపు సుదర్శన్, పొన్నబోయిన మహేందర్, నంగి కనకయ్య, సిద్దిరాం భద్రయ్య, మల్లిగారి నర్సింహులు, బూరుగు సత్తయ్య, నంగి కనకయ్య, వెలుగల యాదగిరి, బంగారు ప్రేమ్ కుమార్, బోయిని రాజు, ఎర్ర అశోక్, చేరాల స్వామి దాసు, మేనేపల్లి కిష్టయ్య, నంగి సత్తయ్య, బియ్య బాల రాజు, ఉదుత సత్యనారాయణ, దుబ్బాక బాల నర్సు, దుబ్బాక బుచ్చయ్య, దుబ్బాక ఎల్లవ్వ, గాజుల గాజుల మూర?ండయ్య, మేడమైన బాల నర్సు, చాప స్వామి, వంగపల్లి వెంకటయ్య, కొక్కొండ సత్తయ్య, పొన్నబోయిన విఠలయ్య, ఎండీ. అజీమ్, కనుకయ్య, కనక రెడ్డి, లేగల అరుణ్, కొక్కొండ నాగరాజు, గర్శపల్లి సురేష్, కొక్కొండ నరేష్, కొక్కొండ రాజయ్య, లేగల బాల నర్సు, నర్సింలు పాల్గొన్నారు.ఖ

## వైభవంగా స్వాతీ నక్షత్ర ఉత్సవం నవ కళశ అభిషేకం.. సుదర్శన నారసింహ హెూమం

సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :

పుల్లూరు గ్రామం లోని బండ స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం లో స్వాతి నక్షత్ర ఉత్సవం ఘనంగా జరిగింది.. నరసింహ స్వామి జన్మన క్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున ప్రతినెలా పుల్లూరు స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం లో స్వాతి నక్షత్ర ఉత్సవం ఘనంగా జరుగుతుంది. అందులో భాగంగా పుల్లూరు బండపై ముందుగా స్వయంభూ నరసింహ స్వామి మూర్తికి దేవాలయ వంశ పారంపర్య అర్చకులు కలకుంట్ల రంగా చార్య, పాడిచేటి రామకృష్ణమా చార్య, పాడిచేటి శ్రీనివాసా చార్యులు, కలకుంట్ల నచికేత, విజయ్ కుమార్, ప్రద్యుమ్నుల ఆధ్వర్యంలో పంచామృతాలతో నవకళష అభిషేకం శాస్త్రోక్తం గా నిర్వహించారు.. అనంతరం దేవాలయ ఆవరణలో సుదర్శన నరసింహ హెూమం వైభవంగా వేదమంత్రాల మధ్య నిర్వహించారు..ఈ కార్యక్రమం లో సిద్దిపేట కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఐత నాగరాజు దంపతులు, పుల్లూరు గ్రామ నాయకులు ఒగ్గు మురళి, సుధాకర్ ముదిరాజ్, జీకురు పరమేశ్వర్, భక్తులు



పాల్గొన్నారు..సందర్భంగా దేవాలయ వంశ పారంపర్య అర్చకుడు కలకుంట్ల రంగాచారి మాట్లాడుతూ ప్రతి నెల చివరి వారంలో స్వాతి నక్షత్ర ఉత్సవం జరుగుతుందని తెలిపారు. అభిషేకం, నరసింహ హెూమం లో దంపతులు ఎవరైనా కూర్చోవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన భక్తులకు గ్రామ నాయకుడు ఒగ్గు మురళి దంపతులు అన్న ప్రసాద వితరణ చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ళ పథకం అమలు పక్రియలో కఠిన నిబంధనలు తొలగించాలి.

**– డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**

**– జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు**

రాయపోల్ డిసెంబర్ 26 ప్రజా జ్యోతి



ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో ఖాళీ స్థలం ఉన్నవారికి ఇళ్ళు కట్టుకినే విధంగా చెస్తామని చెబుతూనే ఖాళీ స్థలానికి కాగితాలు ఉండాలనే నిబంధన వలన చాలా మంది పేదలకు ఇళ్ళు నిర్మించె కళ దూరమయ్యే ప్రమాదమున్నదని దానిని తొలగించాలని గురువారం నాడు గజ్వేల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు లు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనువాస్ రెడ్డి కి తెలిపారు.ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండ స్వామి మాట్లాడుతూ ప్రజా పాలనలో ఇళ్ళకొసం 80.54 లక్షల మంది దరఖాస్తు చేసుకు న్నరన్నారు. దరఖాస్తు దారుల ఇళ్ళకు సర్వేయర్లు వెళ్ళి ఇళ్ళ యాప్ లో నమోదు చేస్తున్నందున క్షేత్ర స్థాయిలో పెద కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటునరన్నారు.నియోజక వర్గానికి 3500 ఇళ్ళ చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్ళు నిర్మించి ప్రతి ఇళ్ళుకు 5 లక్షలు ఇచ్చి నిర్మించాలనేప్రభుత్వ నిర్ణయానికి పెదలు దూరమయ్యే ప్రమాద మున్నదన్నారు.మెదటి విడతలో 7,740 కొట్ల రూపాయలు, పీఎం అవాస్ యోజన క్రింద1.50 లక్షలు ఇస్తున్నరన్నారు. ప్రభుత్వ అధికారులు నిజమైన నిరు పెదలను గుర్తించి వారికి అందెవిధంగా చేయాలని ఇతరాత్ర నిబంధనల పేరా పెదలకు ఇళ్ళ నిర్మాణ ప్రక్రియకు దూరం చెయ్యొందన్నారు. ఈ కార్యక్రమంలో సినియర్ దళిత నాయకులు చంద్రం, సతీష్ కుమార్, సాయిలు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో కొత్తమెను సరే - అమలేది




**- గురుకుల పాఠశాలలో పరిస్థితి**
**- మీడియా కు ప్రవేశం లేదు కానీ కొరియర్ బాయ్స్ కి అనుమతి**
**- పై నుంచి ఆదేశాలు ఉన్నాయని బుకాయింపు**
**- నాణ్యత లేని ఆహారం వడ్డీస్తున్నారని విద్యార్థుల తల్లి దండ్రుల అగ్రహాం**

రాయపోల్/ దౌల్తాబాద్ డిసెంబర్ 26 ప్రజా జ్యోతి :

నిరుపేద విద్యార్థులు చదువుకొని గురుకుల పాఠశాలల్లో ప్రభుత్వం పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో నలభై శాతం మెస్ చార్జీలు పెంచింది. ఈ నెల 14 న అన్ని గురుకుల పాఠశాలలో కామన్ మెను అమలు కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. కానీ దాని అమలు ఏం జరుగుతుంది అనేది మాత్రం బయటకు తెలియనివ్వడం ఇవ్వడం లేదు. పాఠశాల పరిశీలనకు వెళ్లిన మీడియా ప్రతినిధులను అనుమతి లేదని గేటు వద్ది ఆపివేసిన గురుకుల పాఠశాల యాజమాన్యం కొరియర్స్ బాయ్స్ ను మాత్రం యాదేచ్ఛగా పాఠశాలలోకి అనుమతించడం గమనార్హం. ఈ ఘటన దౌల్తాబాద్ మండలం పరిధిలో లింగరాజు పల్లి మహాత్మా జ్యోతి రావు గురుకుల పాఠశాల లో చోటు చేసుకుంది. ప్రభుత్వం నూతన మెనూ ప్రారంభించిన తర్వాత దాని అమలు ఎలా ఉందో తెలుసు కోవాలని నాలుగు రోజుల క్రితం ప్రముఖ దిన పత్రికలలో పనిచేసే కొంతమంది విలేకరులు పాఠశాల సం దర్శనకు వెళ్లారు. పై అధికారుల ఆదేశాలు ఉన్నాయని వారిని నిలిపివేసిన పాఠశాల ప్రిన్సిపాల్, అదే



సమయంలో ప్రైవేట్ కొరియర్ బాయ్ అక్కడికి రాగా ఎలాంటి సమాచారం అడకు ్రండానే లోపలికి అనుమతించడం గమనార్హం. ఇదే విషయాన్ని ప్రిన్సిపల్ వివరణ కోరగా మీడియా ప్రతినిధుల అనుమతి లేదని జిల్లా స్థాయి అధికారులతో అనుమతి తీసుకొని మాత్రమే లోపలికి రావలసి ఉంటుందని సమాధానం చెప్పారు. అయితే సుమారు 40% పెంచిన ఇప్పటికీ పాత మెను నే వడ్డిస్తున్నారని, అప్పటికి ఇప్పటికీ తేడా లేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించడం గమనార్హం. దానికి తోడు మరుగుదొడ్ల నిర్వహణ, శిథిలావస్థలో ఉన్న భవనాలు, పరిసరాల పరిశుభ్రత మొదలైన విషయాలు బట్టబయలవుతాయని భయంతోనే మీడియా ప్రతినిధులను అనుమతించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గురుకులాల పౌష్టికాహార విషయంలో ఈ మధ్య రాష్ట్ర వ్యాప్తంగా చర్చ నడుస్తున్నగా ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని సీరియస్ గా పరిగనిస్తుంది. ఇదే విషయాన్ని చూద్దామని వెళ్లిన మీడియా ప్రతినిధులను పాఠశాలల్లోకి అనుమతించకపోవడం పట్ల మండల వ్యాప్తంగా చర్చ నడుస్తుంది.

# స్వతంత్ర పోరాటంలో సిపిఐ ది కీలక పాత్ర

**- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యుడు దయానంద్ రెడ్డి**

జగదేవపూర్:డిసెంబర్26(ప్రజాజ్యోతి)

భారత స్వతంత్ర ఉద్యమంలో భారత కమ్యూనిస్టు పార్టీ కీలక పాత్ర పోషించిందని, పేద వర్గాల అభ్యున్నతి కోసమే పార్టీ పుట్టిందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యుడు బట్టు దయానంద్ రెడ్డి అన్నారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాల కావడంతో గురువారం జగదేవపూర్ మండలంలో తిగుల్ గ్రామంలో ఆరుట్ల భవనం ముందు సిపిఐ పార్టీ జెండాను ఎగురవేసి భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో కమ్యూనిస్టు పార్టీకి ప్రత్యేకత ఉందని, పేద వర్గాల కోసమే పార్టీ ఆవిర్భవించిందని వివరించారు. 1925లో ఖాన్ పూర్ పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని వివరించారు. భారత స్వతంత్ర పోరాటంలో సిపిఐ కీలకపాత్ర పోషించిందని స్పష్టం చేశారు. ఎంతోమంది త్యాగల ఫలితంగా భారతదేశానికి స్వతంత్రం వచ్చిందన్నారు. తెలంగాణ సాయుధపోరాటంలో కూడా సిపిఐ పార్టీ ఉద్యమం చేసిందన్నారు. భూమిలేని పేదలకు భూమి అందించాలన్న లక్ష్యంగా పార్టీ పనిచేసిందన్నారు. ఎన్నో బూర్జువా పార్టీలు తమ స్వార్థం కోసం పనిచేశాయని ఆరోపించారు. సిపిఐ అంటేనే ఓ చరిత్ర అని



వివరించారు. రాజకీయాలలో పెట్టుబడిదారులు, పారిశ్రామిక వేత్తలు రావడం వల్ల నేడు రాజకీయాలు బ్రష్టు పడ్డాయని విమర్శించారు. భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ కనుమరుగు అయిందని కొన్ని స్వార్థ పూరిత పార్టీలు ప్రచారం చేస్తున్నాయని, ప్రపంచ దేశాలలో కమ్యూనిస్టు పార్టీలే రాజ్యమేలుతున్నాయని తెలిపారు. తెలంగాణలో సిపిఐ పేదల పక్షాన నిలబడి న్యాయం కోసం పని చేస్తుందన్నారు. కళాకారులు పాడిన పాటలు అందరినీ ఆలోచింప జేశాయి. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నర్సింహరెడ్డి, గ్రామ కార్యదర్శి బిక్షపతి, పీఏసిఎస్ డైరెక్టర్ భూమయ్య, నాయకులు మహేందర్ రెడ్డి, లింగం, కరుణాకర్ రెడ్డి, ఎల్లయ్య, బిక్షపతి, కృష్ణమూర్తి గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎర్రోళ్లను వెంటనే విడుదల చేయాలి బిఆర్ఎస్ యూత్ నేత పరశురామ్

జగదేవపూర్: డిసెంబర్26 (ప్రజాజ్యోతి)



ఆరు గ్యారంటిలను అమలు చేయాలని డిమాండ్ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని బిఆర్ఎస్ యూత్ నాయకులు పరుశురాం అన్నారు. ఎలాంటి ముందస్తు నోటీసులు అందించకుండా ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ అక్రమను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని ఎర్రోళ్ల శ్రీనివాస్ అడిగితే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని అని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు అమలు చేయక కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని ఆరోపించారు. ప్రజల పక్షాన ప్రశ్నించినందుకు అక్రమ అరెస్టు చేయడం పట్ల తీవ్రంగా మండిపడ్డారు. బిఆర్ఎస్ కు ఉద్యమాలు కొత్త కాదు అని ప్రజల పక్షాన పోరాట చేయడమే లక్ష్యమన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేయకుంటే ప్రజల పక్షాన నిలబడి అమలు చేసేంతవరకు ఉద్యమిస్తామని చెప్పారు. వెంటనే ఎర్రోళ్ల శ్రీనివాస్ ను విడుదల చేయాలని లేనిచో ఆందోళన చేపడుతామన్నారు.

# సీఎంఆర్ఎఫ్ తో పేదలకు భరోసా



జగదేవపూర్:డిసెంబర్26(ప్రజాజ్యోతి)

సీఎంఆర్ఎఫ్ తో పేదలకు భరోసా కలుగుతుందని మాజీ ఎంపీటీసీ మంజూల మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. జగదేవపూర్ మండలం తీగుల్ గ్రామానికి చెందిన వలబోజు విఠల్, వలబోజు రాములు ఇటీవల హాస్పిటల్ లో వైద్యం చేయించుకున్నారు. వారు సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా విఠల్ కు రూ. 41, 500 వేలు, రాములుకు రూ. 60 వేలు సిఎంఆర్ఎఫ్ మంజూరు కాగా గురువారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం ఆర్ఎఫ్ పేదలకు అండగా ఉంటుందని, బతుకు పై భరోసా కల్పిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. త్వరలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందన్నారు గ్రామాల్లో భూ సమస్యలు పూర్తిగా పరిష్కరించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతిని తీసుకు వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షుడు లోకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్దన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, మనోజ్, మహేందర్ రెడ్డి, కరుణాకర్, నితీష్ రెడ్డి, నర్సింహరెడ్డి పాల్గొన్నారు.

# ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు ను ఖండిస్తున్నాం

**-బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి కొమ్ము నవీన్ కుమార్**



గజ్వేల్ డిసెంబర్ 27(ప్రజాజ్యోతి )

తెలంగాణ ఉద్యమ కారుడు,ఉస్మానియా ఉద్యమ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ ను అరెస్ట్ చేయడం కేవలం కక్ష పూరిత రాజకీయమేనని,గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి కొమ్ము నవీన్ కుమార్ తీవ్రంగా ఖండించారు.నిత్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వంకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర బాధ్యతగల ఎస్సీ ఎస్టి కమీషన్ చైర్మెన్ గా పనిచేసి అప్పటి నుండి ఇప్పట్టివరకు అన్ని విషయాల్లో పోరాటం చేస్తూ,ప్రజలతో పాటు దళిత గిరిజన సోదరులకు అండగా ఉంటున్నందుకు అన్యాయంగా,అక్రమంగా అరెస్టు చేశారన్నారు.ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేయడం పూర్తిగా అప్రజాస్వామ్యమని అన్నారు.ఇది ఇందిరమ్మ రాజ్యమా,లేక పోలీస్ రాజ్యమా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.కాబట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష పూరిత చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు.

# ద్విచక్ర వాహనదారుని తలకు తీవ్ర గాయాలు

**-పోలీసు వాహనంలో ఆసుపత్రికి తరలింపు**



**రాయపోల్ /దౌల్తాబాద్ డిసెంబర్ 26 ప్రజా జ్యోతి**



ఆగి ఉన్న ట్రాక్టర్ ట్రాలీని వెనకనుండి ఢీ కొట్టిన ద్విచక్ర వాహనదారుడి తలకు తీవ్రగాయాలైన సంఘటన గురువారం సాయంత్రం దౌల్తాబాద్ మండల కేంద్రం శివారులో చోటుచేసుకుంది. దౌల్తాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిమెంట్ ఇటుకల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ లో డీజిల్ అయిపోవడంతో రోడ్డు పక్కన నిలిపారు. జాగ్రత్తగా ద్విచక్ర వాహనాన్ని నడుపుకుంటూ వస్తున్న వ్యక్తి ఆగిఉన్న ట్రాక్టర్ ను వెనకాల నుండి అతివేగంగా వచ్చి ఢీ కొట్టాడు. ద్విచక్ర వాహనదారుడు శేరిపల్లి గ్రామానికి చెందిన బుచ్చోళ్ళ బాలు(38) ఢీ కొట్టడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై శ్రీరామ్ దీప్ ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుని ఆసుపత్రికి తరలించేందుకు 108 వాహనానికి సమాచారం అందించగా అందుబాటులో లేకపోవడంతో పోలీస్ వాహనంలోనే చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఆశపడకుండా స్వయం ఉపాధిని ఎంచుకోవడం అభినందనీయం...

**-శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్...**



**కూకట్ పల్లి, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**

నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిరీక్షించకుండా స్వయం ఉపాధిని ఎంచుకోవడం అభినందనీయమని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని బాలకృష్ణ నగర్ లో వృద్ధి బంక్వ్యాట్ హాల్ ను శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి జగదీశ్వర్ గౌడ్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. బంక్వ్యాట్ నిర్వాహకులు గొట్టిముక్కల గౌతమ్, గుత్తికొండ శంకర్ రావు, గుత్తికొండ మురళి లకు అభినందనలు తెలిపారు.

# పట్టణంలోని పలు విధులలో మంత్రి పొన్నం ప్రభాకర్ మార్నింగ్ వాక్









**-పట్టణ రోడ్డు నాళ పనులు,**
**-రెనోవేశన్ అవుతున్న బస్ స్టాఫ్ ను పరిశీలన**
**-పట్టణ మహిళల, వృద్ధులతో ఆప్యాయ పలకరింపు**



**హుస్నాబాద్, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):**

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి పలు గుండా మార్నింగ్ వాక్ లో భాగంగా పాదయాత్రగా వెళ్తూ ప్రజలతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముచ్చటించారు. పట్టణంలో ప్రధాన రోడ్డు నాళ పనులు పరిశీలించారు. పట్టణ ప్రజలు వారి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పలు సమస్యల పై వెంటనే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేశారు. కూరగాయలు అమ్మే మహిళలతో తో ముచ్చటించారు. వ్యాపారాలు ఎలా కొనసాగుతున్నాయని ఆరా తీశారు. పట్టణంలో రెనోవేశన్ అవుతున్న బస్ స్టాఫ్ ను పరిశీలించారు. బస్ స్టాండ్ లో ప్రయాణికులతో ముచ్చటించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలువురు కొత్త రూట్లలో బస్సులు కల్పించాలని కోరారు. మరిన్ని బస్సులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలో మహిళలను వృద్ధులను ఆప్యాయంగా పలకరించారు. సిద్దేశ్వర స్వామికి రుద్ర కవచం: హుస్నాబాద్ అన్నపూర్ణ సమేత సిద్దేశ్వర స్వామికి మంత్రి పొన్నం ప్రభాకర్ రుద్ర కవచం సమర్పించారు. హుస్నాబాద్ ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేసి సిద్దేశ్వర స్వామి ఆలయం వద్దకు పాదయాత్రగా రుద్రకవచాన్ని తీసుకుపోయారు. అనంతరం సిద్దేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి రుద్రకవచాన్ని స్వామి వారికి సమర్పించారు. పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :**

పేదలకు ఆపన్న హస్తంగా సీఎం సహాయ నిధి తోడ్పడుతుందని, అనారోగ్యంతో బాధపడుతు ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న కుటుంబాలకు బాసటగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగారావు అన్నారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన బసవరాజ్ పోచవ్వ, జక్కుల లక్ష్మీ కుటుంబాలకు గురువారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లింగారావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని, నిరంతరం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పనిచేస్తుందని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు ఎటువంటి కష్టాలు ఉండవని, సకల జనులకు ఆనందాన్ని ఇచ్చేదే ఇందరమ్మ రాజ్యం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్, పిఏసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్, దుద్దెడ గ్రామ మాజీ సర్పంచ్ మహాదేవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొమ్ము మల్లికార్జున్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంజా చిరంజీవి, దుద్దెడ గ్రామ శాఖ అధ్యక్షులు అఖిల్, ఆరేపల్లి శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజు, కనకారావు, ఆరేపల్లి భాస్కర్, నరేందర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ శివరామ్ ఐదవ వర్ధంతి

**-ఘనంగా నిర్వహించిన శివరామ్ మిత్రమండలి...**

కూకట్ పల్లి, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :



సీనియర్ జర్నలిస్ట్ శివరామ్ ఐదవవర్ధంతి సందర్భంగా శివరామ్ మిత్ర మండలి ఆధ్వర్యంలో మయూరి లేఅవుట్ ఆశ్రయ ఓల్డ్ ఏజ్ హోమ్ లో అనాధ పిల్లలు, వృద్ధులకు శివరాం మిత్రమండలి ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించి, చిన్నపిల్లలకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివరామ్ మిత్రమండలి మిత్రబృందం మాట్లాడుతూ మా మిత్రుడు సీనియర్ జర్నలిస్టు శివరామ్ అకాల మరణం పొంది మా మధ్య లేకపోవడం చాలా దురదృష్టకరమని వారిని మేము చాలా మిస్ అవుతున్నామన్నారు. అన్నా అని పిలిస్తే నేనున్నానని మా వెంట నిలబడి మాకు సహాయ సహకారాలు అందిస్తూ..ఎపుడూ చిరునవ్వుతో మమ్మల్ని పలకరించే శివ ఈరోజు మా మధ్య లేకపోవడం మాకు చాలా బాధాకరంగా ఉందని, ఇప్పటికి ఐదు సంవత్సరాలు అయినా వారు ఇంకా మా కళ్ళముందే ఉన్నట్లు అనిపిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వారుఎక్కడ ఉన్నా ఆత్మ శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనసారా ప్రార్థిస్తున్నామన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటుపల్లి వేదిక్, శివరాం మిత్రమండలి అధ్యక్షుడు గుంటుపల్లి వంశీకృష్ణ, సోదరుడు శ్రీనివాస్, నేలపాటి కరుణాకర్, కోటపాటి రమేష్, సోమేపల్లి ఆదినారాయణ, మక్కెన వెంకట్రావు, అక్కినేని సుధాకర్, రాజాచౌదరి కాళపనేని, వెంకట్రావు కొమ్మినేని. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి

**-బడుగు, బలహీన వర్గాల సమస్యల కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన వ్యక్తి వంగవీటి...**

**-జనసేన పార్టీ కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్...**

కూకట్ పల్లి, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :



నిరుపేదల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న నిజమైన నాయకుడు వంగవీటి మోహన రంగా అని జనసేన పార్టీ కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా గారి 36వ వర్ధంతి సందర్భంగా రాధా రంగ మిత్రమండలి కూకట్ పల్లి కాపు సంఘ సభ్యులు, అధ్యక్షుడు మోటే పల్లి భరత్ కుమార్ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్ పల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని వంగవీటి మోహన రంగా గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ గారు మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా బడుగు, బలహీన వర్గాల కొరకు, ప్రజా సమస్యల కొసం పోరాడి తన ప్రాణాలు సైతం అర్పించిన మహా నాయకుడు అని, రంగా ని ఆదర్శంగా తీసుకొని మనం అందరము పేద ప్రజలకు సేవ చేసే మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, వివిధ పార్టీ నాయకులు, కాలనీవాసులు, రంగా అభిమానులు పాల్గొన్నారు.

# నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన నాయకుడు వంగవీటి మోహన రంగా

**-పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకు కృషి చేసిన వ్యక్తి వంగవీటి...**

**-మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు....**

కూకట్ పల్లి, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :



నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన ప్రజా నాయకుడు దివంగత నేత వంగవీటి మోహన రంగా అని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు అన్నారు. వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వర్ధంతి వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా టెంపుల్ బస్ స్టాప్ లో గల వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. సందర్భంగా మైనంపల్లి హనుమంత రావు మాట్లాడుతూ నాయకుడంటే నమ్మిన వారికి, ప్రజలకు కష్ట, సుఖాలలో వెన్నంటి ఉన్నవారే నాయకులని ఆ కోవలో దివంగత నాయకుడు వంగవీటి మోహన రంగా ముందు వరుసలో ఉంటారన్నారు. బడుగు, బలహీన వర్గాల నాయకున్ని ప్రజలు అభిమానులు నాయకులు ఎప్పటికీ మరువరు. సూర్యచంద్రులు ఉన్నంత వరకు వంగవీటి మోహన రంగా ప్రజల్లో నిలిచి ఉంటారన్నారు. వంగవీటి మోహన రంగా రాజకీయ జీవితం పేద ప్రజల అభ్యున్నతికి, పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకు కృషి చేశారని కొనియాడారు. వంగవీటి మోహన రంగా ధైర్యానికి, సాహసానికి నిలువెత్తు సాక్ష్యం అన్నారు. ఈ తరం నాయకులు వంగవీటి మోహన రంగాను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు బి బ్లాకు అధ్యక్షులు తూము వేణు, కమిటీ సభ్యులు భరత్, ఎల్ రాజా,డి రంగారావు, గంధం రాజు, ప్రవీణ్ కుమార్, ఫణీంద్ర కుమార్, రేష్మ, నితీష్ గౌడ్, గిరి నాయుడు, శ్రీధర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసం కమిటీ హాల్ ను నిర్మించడం అభినందనీయం...

**-కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...**




బాలానగర్, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :

నిరుపేదల వినియోగం కోసం అల్ అన్సారి సొసైటీ కమిటీ హాల్ ను నిర్మించడం అభినందనీయమని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ గౌతమ్ నగర్ లో అల్ అన్సారి సొసైటీ ఆధ్వర్యంలో లో 210 గజాలలో వారి సొంత స్థలంలో నిర్మించ తలపెట్టిన కమ్యూనిటీ హాల్ ను గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ మండల సతీష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ పేద ప్రజల పెళ్లిళ్ల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మించడం నిజంగా హర్షించదగ్గ విషయమని, కమిటీ సభ్యులను అభినందించారు. కమిటీ హాల్ నిర్మాణానికి తన వంతు సహకారాన్ని అందిస్తానని కమిటీ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీర్ సలఉద్దీన్అధ్యక్షులు, ఎండి గౌస్ ఉపాధ్యక్షులు, ఎండి యూసుఫ్, ఎండి ఖలీల్, గోరేమియా, ఎండి నిస్సార్ అహ్మద్, ఎండి ముజీబ్, ఎండి అక్రం పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షునిగా ఆకుల నరేందర్ ఎన్నిక .

బాలానగర్, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :



కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఆకుల నరేందర్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న వారిలో ఆకుల నరేందర్ ముదిరాజ్, పంజా రామచందర్ ముదిరాజ్, మురళీ ముదిరాజ్ ఉన్నారు. మొదట ఈ ముగ్గురిలో ఎవరినైనా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం కోసం ప్రయత్నాలు చేయగా ఎవరికీ సఖ్యత కుదరలేదు. చివరకు ఎన్నిక అనివార్యం అయింది. పంజా రామచందర్ ముదిరాజ్, మురళీ ముదిరాజ్ మీద పోటీ పడి ఆకుల నరేందర్ ముదిరాజ్ విజయం సాధించారు. వర్కిన్ ప్రెసిడెంట్ గా బాలింగ్ రాము ముదిరాజ్ ను నియమించారు. ప్రధాన కార్యదర్శిగా పి.రాజు, కోశాధికారిగా విజేందర్ కుమార్ నియమించబడ్డారు. మహిళా ముదిరాజ్ విభాగానికి అధ్యక్షురాలిగా కళకుంట్ల స్వాతి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుట్ట తులసి, ప్రధాన కార్యదర్శిగా మునగాల సోని నియమింప బద్దారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ ముదిరాజ్ ల ఐక్యత సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. అందరినీ కలుపుకుంటూ సంఘం ఆభివృధికి కృషి చేస్తానని అన్నారు.

## గెలుపు,ఓటములు సమానంగా తీసుకోవాలి

-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

-చౌదరిగూడ ప్రీమియర్ లీగ్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే శంకర్



నందిగామ, డిసెంబర్ 26(ప్రజాజ్యోతి):

క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. చౌదరిగూడ మండలం కేంద్రంలో 5వ సీజన్ చౌదరిగూడ ప్రీమియర్ లీగ్ ముగింపు సందర్భంగా క్రీడాకారులకు బహుమతులు అందజేసి క్రీడాకారులు ఉద్దేశించి మాట్లాడుతూ గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలి, గెలిచిన క్రీడాకారులు అదే స్ఫూర్తితో ముందుకు సాగాలి ఓటమి చెందిన క్రీడాకారులు అధైర్య పడకుండా గెలుపు కోసం ప్రయత్నం చేయాలి అని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో క్రికెట్ ను ఒలింపిక్స్ క్రీడల్లో చేర్చే అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజు,మాజీ ఎంపీపీ తనయుడు ఆంజనేయులు, బీసీ సెల్ తాలూకా అధ్యక్షుడు చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ ఇజాజ్, మాజీ వైస్ ఎంపీపీ చంద్ర బాబు, మాజీ సర్పంచులు బాలరాజు, సలీం, నర్సింలు, గోపాల్, నాయకులు కార్యకర్తలు రవి, తదితరులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

– శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యాదయ్య గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి

చేవెళ్ల డిసెంబర్ 26(ప్రజా జ్యోతి):



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేం నరేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను శాలువతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నరేందర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.

# యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా వృద్ధి చెందాలి

-లాల్ పహాడ్ చౌరస్తాలో రుచి బావర్చి రెస్టారెంట్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నందిగామ, డిసెంబర్ 26(ప్రజాజ్యోతి):




జిల్లేడు చౌదరిగూడ మండలం లాల్ పహాడ్ చౌరస్తాలో గారెల రాజు, అశోక్, ప్రవీణ్ స్నేహితుల కలిసి నూతనంగా ఏర్పాటు రుచి బావర్చి రెస్టారెంట్ ను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రారంభించారు. స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదిగేందుకు మిత్రులు కలిసి హోటల్ బిజినెస్ ను ప్రారంభించడం అభినందనీయమని కొనియాడారు. మానవుని ఆరోగ్యాన్ని పరిరక్షించే విధంగా వంటకాలను వడ్డించాలని, నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ, వినియోదారుల మెప్పును పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మండల అధ్యక్షులు హఫీజ్, పద్మా రెడ్డి, నాయకులు బంగారు రాములు, దేవేందర్ యాదవ్, సత్య ప్రమోద్ మాజీ సర్పంచులు అశోక్, బాబు రావు, జెట్ట కుమార్, బండి రాజు, చేగూర్ పీఏసీఎస్ చైర్మన్ అశోక్, నాయకులు జబ్బార్, జిల్లేడు వెంకటేష్, కొండి యాదయ్య, రామచంద్రయ్య, ధీమ గణేష్, నరేష్, సత్యం ముదిరాజ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన ప్రభువే శరణం అయ్యప్ప

-వైభవంగా అయ్యప్ప స్వాములకు అన్న వితరణ

-మాజీ జెడ్పీటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం

-అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన నందిగామ అయ్యప్ప టెంపుల్

కొత్తూర్ , డిసెంబర్ 26(ప్రజాజ్యోతి):



నియమ నిష్టలతో కఠిన దీక్ష చేస్తూ అయ్యప్ప ఆత్మ నివేదన చేసిన స్వాములు భగవత్ స్వరూపులని అటువంటి స్వాములకు (అన్న ప్రసాదం) భిక్షపెట్టడం జన్మజన్మల పుణ్యఫలం అని మాజీ జెడ్పీటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. నందిగామ మండల పరిధిలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించే నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం మాజీ జడ్పీటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి మాల ధరించిన అయ్యప్ప భక్తులకు 24 సంవత్సరాల నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా దేవాలయంలో అర్చకుల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప మాల ధరించిన భక్తులకు అన్న ప్రసాదం అందించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆధ్యాత్మికతతో మనసుకు ప్రశాంతత లభిస్తుందని అన్నారు. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో గొప్పదని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక తను అలవర్చుకొని తమకు తోచిన సహాయ సహకారాలు పేదలకు అందించాలని అన్నారు. నేటి సమాజంలో ఆధ్యాత్మికం అనేది కనుమరుగవుతుందని ఆధ్యాత్మిక చింతనను ప్రతి ఒక్కరు అలవాచుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ భక్తి మార్గం వైపు నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు హరి జీవన్ స్వామి,బంటారం సుదర్శన్ గౌడ్ స్వామి,దేపల్లి అశోక్ గౌడ్ స్వామి,కుమారస్వామి గౌడ్ స్వామి,నరసింహ గౌడ్ స్వామి,నిరంజన్ స్వామి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎర్రవెల్లి నవీన్ చారి,తుప్పర రవి,రామకృష్ణ, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో ఘనంగా సిపిఐ శతాబ్ది వేడుకలు

- వంద సంవత్సరాలు చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ
- సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి

చేవెళ్ల డిసెంబర్ 26(ప్రజా జ్యోతి):



చేవెళ్ల మండల కేంద్రంలో సిపిఐ పార్టీ శతాబ్ది వేడుకలను మండల పార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి పాల్గొని సిపిఐ భూ పోరాట కేంద్రం సిపిఐ కాలనీ ఫేస్ 2 మల్లారెడ్డి గూడ గేటు వద్ద సిపిఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు.ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ... దేశంలో ఏర్పడ్డ మొట్టమొదటి రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 24న ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ప్రజల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ ఎన్నో పోరాటాలు చేసి అమరవీరుల అరుణ రక్తపు ధార సాక్షిగా ఎరుపెక్కిన ఎర్రజెండా 99 ఏళ్లుగా రెపరెపలాడుతూనే ఉందన్నారు. ప్రజా సమస్యలపై పాలకులపై పోరాటాల నిర్వహించిన అగ్ర భాగాన సిపిఐ పార్టీ నిలిచిందన్నారు. దున్నే వాడికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు పేదలకు పంచిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, ఎన్ఎఫ్ ఐడబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, మొయినాబాద్ మండల పార్టీ కార్యదర్శి కే శ్రీనివాస్, గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్, ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ, యాదగిరి, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు మీనాక్షి, లలిత, వెంకటమ్మ రమాదేవి, శ్రీకాంత్, పెంటయ్య, కృష్ణ చారి, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పోటీ పరీక్షల్లో రెసోనెన్స్ విద్యార్థుల ప్రతిభ

**– ఎస్ఏటీ, ఐఈఎల్టీఎస్ పరీక్షలలో అపూర్వ విజయం**

**శేరిలింగంపల్లి,డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):**

రెసోనెన్స్ గ్లోబల్ క్యాంపస్‌కు చెందిన విద్యార్థులు అంతర్జాతీయ పోటీ పరీక్షల్లో అద్భుతంగా రాణించారని రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణచంద్ర రావు తెలిపారు.రెసోనెన్స్ విద్యార్థులు ఎస్ఏటీ, ఐఈఎల్టీఎస్ వంటి పోటీ పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచారన్నారు. ఈ మేరకు మాదాపూర్ గ్లోబల్ క్యాంపస్‌లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధి చెందిన విదేశీ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశానికి విద్యార్థులను సిద్ధం చేయడమే లక్ష్యంగా 'రెసోనెన్స్ గ్లోబల్' ఆవిర్భవించిందన్నారు. మాదాపూర్ క్యాంపస్‌కు చెందిన విద్యార్థులు ఈ పరీక్షల్లో అద్భుతమైన స్కోర్లను సాధించారన్నారు.ప్రపంచంలో ప్రతిభావంతులైన విద్యార్థులతో పోటీ పడి ఎంఐటీ, హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్, ఎన్యూఎస్ వంటి ప్రఖ్యాత సంస్థల్లో ప్రవేశానికి మార్గాన్ని తెరిచారన్నారు.ఈ విజయాలు అంతర్జాతీయ అవకాశాలను తెరవడమే కాకుండా,రెసోనెన్స్ గ్లోబల్ క్యాంపస్ అసాధారణ విద్యా ప్రమాణాలను తెలియజేస్తున్నాయని తెలిపారు. ఈ అంతర్జాతీయ పరీక్ష ప్రిపరేషన్ కోసం ఇరవై నెలలు సాగిన అకడమిక్ జర్నీలో విద్యార్థులు ప్రథమార్ధంలోనే రాణించారన్నారు.సాధ్యమైనంత తక్కువ సమయంలో ఈ భారీ స్కోర్లను సాధించారని చెప్పారు. ఈ పరీక్షలకు ప్రయత్నించడానికి ఇంకా ఒక సంవత్సరం సమయం ఉందన్నారు.అయినా, పరీక్షలను ముందుగా ఎదుర్కొని తమ ప్రతిభను నిరూపించుకున్నారని తెలిపారు. అండర్‌గ్రాడ్యుయేట్ స్థాయిలో ఈ పరీక్షల గురించి అవగాహన తక్కువగా ఉందన్నారు. హైదరాబాద్‌లో దుర్భరంగా మరీ దుర్భరంగా ఉందని తెలిపారు.అయితే, ఏటేటా ఈ



పరీక్షల పట్ల ఆసక్తి కలిగిన విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని చెప్పారు. రెసోనెన్స్ గ్లోబల్ క్యాంపస్ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ఈ అంతరాన్ని తగ్గించడానికి మార్గదర్శక ఇంటిగ్రేటెడ్ కోర్సును ప్రారంభించిందని తెలిపారు.విదేశాల్లోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో అండర్ గ్రాడ్యుయేట్ ప్రవేశాలు పొందాలనుకునే విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఈ కోర్సును అందిస్తుందని చెప్పారు. రెసోనెన్స్ గ్లోబల్ క్యాంపస్ 2023లో స్థాపించబడిందన్నారు. అంతర్జాతీయంగా ప్రఖ్యాతి గాంచిన విశ్వవిద్యాలయాల్లో విద్యను అభ్యసించాలనుకునే వారి కలలను సాకారం చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు.

# ఎర్ర జెండాకు వందేళ్లు దేశమంతా వేడుకలు జరుపుకుంటున్న తరుణం

**–విప్లవ పోరాటాలు ప్రజా పోరాటాలు నిర్వహించి ఎర్రజెండాను కాపాడుకుందాం సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య**

**షాబాద్ డిసెంబర్26(ప్రజాజ్యోతి)**

విప్లవ పోరాటాల ద్వారా ఎర్రజెండాను కాపాడుకుందాం దోపిడి రాజ్యాన్ని అంతం చేద్దాం సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య కమ్యూనిస్టు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చాడు ఈరోజు సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కేంద్రమైన శంషాబాద్ మరియు షాబాద్ మహేశ్వరంమండలాల్లో ఆయనముఖ్యఅతిథిగా పాల్గొని వివిధ ప్రాంతాలలో సిపిఐ జెండాలను ఆవిష్కరించి అనంతరం కమ్యూనిస్టు పార్టీ నాయకులను శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు ఎర్ర జెండాకు 100 ఏళ్ళు వచ్చిన అలసట గాని అలుపెరుగని తత్వం ఎర్రజెండాలని దోపిడి రాజ్యం కూలే వరకు ఎర్రజెండాకు సాగు లేదని కారు కూతలు కోసే కార్పొరేటు పెట్టుబడిదారి శక్తులు వారి కోటలను కూల్చే శక్తి ఎర్రజెండాకే ఉందని ఆయన గుర్తు చేశారు అజారాజరమైన పోరాటాలు నిర్వహిస్తూ భారతదేశ గడ్డపై తమదైన పోరాటాల శైలిని నిలుపుకున్న చరిత్ర కమ్యూనిస్టు పార్టీ ది అని ఆయన గుర్తు చేశారు కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో 1925 డిసెంబర్ 26న కాన్పూర్ పట్టణంలో ఆవిర్భవించిందని ఆనాటి నుండి నేటి వరకు జరిగిన విప్లవ పోరాటాలలో ఎన్నో ఒడిదుడుకులు నిర్బంధాలు రాజ్యం విధించిన మొక్కవోని పోరాటాలు నిర్వహించడంలో కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా చెరిగిపోని ముద్ర వేసుకున్న గాని ఆయన గుర్తు చేశారు నాటి తెలంగాణ సాయుధ రహితంగా పోరాటం నుండి మొదలుకుంటే తెలంగాణ



మలిదశ తొలిదశ ఉద్యమంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర క్రియాశీలమైనదని ఆయన గుర్తు చేశారు ఎర్రజెండాను ప్రజలే కాపాడుకోవాలని ఆయన అన్నారుఈ కార్యక్రమాలలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు మహేశ్వరం మండల కార్యదర్శి యాదయ్య జిల్లా దత్తు నాయక్ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి నందిగామ మండల కార్యదర్శి గడ్డం జంగయ్య, మన్మర్రి మాజీ సర్పంచ్ సత్యనారాయణ,రాంచెంద్రయ్య, లాయర్ నర్సింలు,అర్జనయ్య షాబాద్ మండల కార్యదర్శి నక్క జంగయ్య రఘురాం మధు నారాయణశాఖ కార్యదర్శులు శ్రీశైలం శ్రీనివాస్ నర్సింహులు రాములు రామకృష్ణ బూరుగుల నరసయ్య రుక్కయ్య పాండు బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు

# యూనివర్సిటీ ఖోఖో పోటీలకు ఎంపికైన కల్హేర్ యువకుడు

**కల్హే ర్.26. డిసెంబర్. ప్రజా జ్యోతి.**

తమిళనాడు రాష్ట్రం లో తిరువరూర్లో జరిగే సౌత్ జోన్ యూనివర్సిటీ ఖోఖో పోటీలకు సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం కు చెందిన యువకుడు ఎంపికయ్యారని జిల్లా సీనియర్ క్రీడా అధికారి తెలిపారు . కల్హేర్ కు చెందిన సాయి డిసెంబర్ నెలలో 27 నుంచి 30 వరకు జరిగే పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొంటారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఎన్నికైన సందర్భంగా పలువురు జిల్లా అధికారులు. అభిమానులు ప్రజా నాయకులు, మండలానికి చెందిన గ్రామస్థులు మాట్లాడుతూ తమ మారుమూల మండల కేంద్రం నుంచి తెలంగాణ రాష్ట్రానికి ఖో ఖో క్రీడాకారుడుగా ఎన్నికవ్వడం చాలా గర్వంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు అలాగే యువకుడిని ఆశీర్వాద అభినందనలు తెలిపారు



# మాదాపూర్ ట్రాఫిక్ డిసిపి గా సాయి మనోహర్



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):**

మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ గా డిసెంబర్ 16 న పదోన్నతి పొందిన సాయి మనోహర్ గురువారం నాడు తన బాధ్యతలు స్వీకరించారు తన పరిధిలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించడమే తన లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు 1996 లో పోలీస్ శాఖలో సబ్ ఇన్స్ పెక్టర్ గా విధుల్లో చేరిన సాయి మనోహర్ అంచెలంచెలుగా ఎదుగుతూ పదోన్నతులు పొందుతూ ఈ రోజు డిసిపి స్థాయికి చేరుకున్నారు సైబరాబాద్ లిమిట్స్ లో కీలక ప్రాంతమైన మాదాపూర్ జోన్ ట్రాఫిక్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ గా డిసెంబర్ 16 న పోలీస్ శాఖ నియమించిన విషయం తెలిసిందే ఈ నేపథ్యం లో ఆయన ఈ రోజు బాధ్యతలను స్వీకరించారు ఈ సందర్భంగా సాయి మనోహర్ మాట్లాడుతూ.. మాదాపూర్ జోన్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తానని రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తానని అన్నారు డిసిపి గా బాధ్యతలు స్వీకరించిన సాయి మనోహర్ కు పోలీస్ అధికారులు. సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆర్యవైశ్య సంఘ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలో ఆర్య వైశ్య సంఘం మాదాపూర్ వారి నూతన ఆంగ్ల సంవత్సరం – 2025 క్యాలెండర్ ను సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తో కలిసి ఆవిష్కరించిన పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ.

ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం మాదాపూర్ అధ్యక్షులు కె బాలరాజు, ప్రధాన కార్యదర్శి కొండూరు మురళి,కోశాధికారి దొడ్ల సుధాకర్,వ్యవస్థాపకులు మరియు ట్రస్ట్ సభ్యులు కొత్త అశోక్ కుమార్,గోలి రాజు,బాదం భాస్కర్, బాదం శర్వా లింగం,సిద్దిలింగం, రాజేందర్,శివ రామ కృష్ణ,వై స్ మూర్తి,దర్శి శ్రీనివాస్,సాయి బాబా చిన్న పరమేశ్ ,నరేష్, తల్లెం నాగరాజు,మారం నరేష్, అరవింద్ కుమార్ రామారావు మధు సుధన్,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ సీజన్ డిస్కౌంట్లను అందిస్తున్న డీహెచ్‌ఎల్

**ముషీరాబాద్, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**

పండుగ సెలవుల సీజన్ లో రిటైల్ కస్టమర్లకు ప్రత్యేక ఆఫర్లు, డిస్కౌంట్లను అందిస్తూ డీహెచ్ఎల్ ఎక్స్ ప్రెస్ జనవరి 15 వరకు కస్టమర్లకు ప్రత్యేక డిస్కౌంట్లను అందిస్తుందని డీహెచ్ఎల్ ఎక్స్ ప్రెస్ ఇండియా కమర్షియల్ వైస్ ప్రెసిడెంట్ సందీప్ జునేజా గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ అధికారిక వెబ్ సైట్లో ఈ ఆఫర్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.




స్టోర్ లో ఆఫర్ ను ఉపయోగించాలనుకునే కస్టమర్లు తమ షిప్ మెంట్ బుక్ చేసేటప్పుడు 'ఫెస్టివల్ 50' ప్రోమో కోడ్ ను ఉపయోగించాల్సి ఉంటుందని తెలిపారు. కస్టమర్లకు డిహెచ్ఎల్ గోగ్రీన్ ప్లస్ సర్వీస్ ద్వారా ఎకో ఫ్రెండ్లీ షిప్పింగ్ ప్రత్యామ్నాయాన్ని ఎంచుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ సర్వీస్ బుక్-అండ్-క్లెయిమ్ పద్ధతిని ఉపయోగిస్తుందని తెలిపారు.

## హుస్సేన్ సాగర్‌లో సెయిలింగ్ చాంపియన్‌షిప్ 8వ ఎడిషన్ ప్రారంభం



**ముషీరాబాద్, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ స్టేట్ సెయిలింగ్ చాంపియన్‌షిప్ ఎనిమిదో ఎడిషన్ గురువారం హుస్సేన్ సాగర్‌లో ఘనంగా ప్రారంభమైంది. రికార్డు స్థాయిలో 15 జిల్లాల నుంచి 131 మంది క్రీడాకారులు ఆరు విభాగాల్లో పోటీ పడుతున్నట్లు తెలంగాణ సెయిలింగ్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సుహేమ్ షేక్ పేర్కొన్నారు. తొలిరోజు ప్రతికూల వాతావరణంలోనూ హుస్సేన్ సాగర్ జలాల్లో సెయిలర్లు రంగు రంగుల బోట్లలో ట్రెయినింగ్, ప్రాక్టీస్ తో సందడి చేశారు. తెలంగాణ సెయిలింగ్ సంఘం, యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నిర్వహిస్తున్న ఈ టోర్నీ దేశంలోనే అతిపెద్ద చాంపియన్‌షిప్‌లలో ఒకటని, రాష్ట్ర చాంపియన్‌షిప్ పోటీలు ఈనెల 29 సా. 4 గం వరకు జరుగుతాయని తెలిపారు. తెలంగాణలో ప్రతిభావంతులను గుర్తించి తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నాం అన్నారు. చైనాలో జరిగే 2026 ఆసియా క్రీడలు, లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌పై దృష్టి సారించామని సుహేమ్ షేక్ తెలిపారు.

## పుల్కల్ పోలీస్ స్టేషన్లో 2019 లో ఫోక్సొ చట్టం

**డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**

కింద నమోదైన నేరానికి గాను పుల్కల్ సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 26సంగారెడ్డి కోర్టు స్పెషల్ ఫోక్సో జడ్జిగారు ఈరోజు నేరస్తుడు అయినటువంటి అయ్యవారి రజనీకాంత్ సన్నాఫ్ నరహరి వయసు 30 సంవత్సరాలు ఉప్పరిగూడెం గ్రామం చౌటుపూరు మండలం అను వ్యక్తికి 20 సంవత్సరాల కఠిన కారాగారి శిక్ష మరియు పదివేల రూపాయల జరిమానా విధించడం జరిగింది.

దర్యాప్తు అధికారూలు:

ప్రసాద్ రావు SI , శ్రీధర్ రెడ్డి DSP

ప్రస్తుత అధికారి:

పాటిల్ క్రాంతి కుమార్ SIPP , సూర్ రెడ్డి( ఫోక్సో కోర్ట్)

కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ జి నరేష్ కుమార్ పుల్కల్ పిఎస్

కోర్ట్ లిజనింగ్ ఆఫీసర్ సత్యనారాయణ SI

వెంకటేష్ HC భరోసా ఆఫీసర్

సౌజన్ వెరీ రిపోర్ట్ ప్రకారము అతనికి శిక్ష నిర్ణయం చేయడం జరిగింది పుల్కల్ ఎస్సై తెలియజేసినారు

# మోతె జగన్నాథం మృతి కళా రంగానికి తీరని లోటు

**-దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ మణికొండ వేదకుమార్**

**ముషీరాబాద్, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :**

జనగామ జిల్లా నర్మెట్ట మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన చెక్క తీగల తోలు బొమ్మలాట మోతె జగన్నాథం మృతి కళా రంగానికి తీరని లోటు అని తెలంగాణ దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ మణికొండ వేదకుమార్ అన్నారు. జగన్నాధం ఆకస్మిక మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'బొమ్మలోల్లు' అని ఆప్యాయంగా పిలుచుకునే మోతె జగన్నాథం, చెక్క తీగల తోలు బొమ్మలాట ద్వారా శతాబ్దాల నాటి కథా సంప్రదాయాన్ని పరిరక్షించడానికి అంకితమైన కళాకారుల బృందానికి నాయకత్వం వహించాడు. 2006లో ఢిల్లీలోని నేషనల్ మాన్యుస్క్రిప్ట్ మిషన్ తో జగన్నాథం బృందంతో కలిసి పనిచేసిన



విషయాన్ని వేదకుమార్ గుర్తు చేసుకున్నారు. జగన్నాథంకు పద్మశ్రీ దక్కేలా ప్రయత్నం జరుగుతున్న సంధర్భంలో ఆయన ఆకస్మిక మృతి తీవ్రంగా కలిచి వేసిందన్నారు.

# ఆపన్న హస్తం అందించడంలో ముందుంటాను

**- కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్.**

**- మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత**

**యాచారం, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):**

ఆపదలోనున్న ఆపన్నులకు తన హస్తం అందించడానికి తాను ఎప్పుడూ ముందు వరుసలో ఉంటానని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ అన్నారు. మాల్ లో దళిత కుటుంబానికి చెందిన కంబాలపల్లి జంగయ్య అనారోగ్యంతో ఉంటూ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న శ్రీనివాస్ జంగయ్య కుటుంబానికి అండగా నిలవాలన్న సంకల్పంతో గురువారం కుటుంబీకులను పరామర్శించి కుటుంబానికి ఆదరణగా ఉండేలా రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు.. పెద్ద దిక్కును కోల్పోయి నిరాధారంగా ఉన్న కుటుంబానికి భవిష్యత్తులో తన వంతుగా మరింత అండగా ఉంటానని అన్నారు.



కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్, దేరంగుల శివలింగం తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన కర్మ కు హాజరైన మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు





**(ప్రజాజ్యోతి డిసెంబర్26/తలకొండపల్లి)**

తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ తండ్రి రిటైర్మెంట్ ప్రధానోపాధ్యాయుడు చీపిరి జంగయ్య దశదిన కర్మ కార్యక్రమానికి గురువారం మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్,ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ లు నరేందర్,సత్యం,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ లు దశరథ్ నాయక్,పత్యనాయక్,జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్,సీనియర్ నాయకులు దశరథ్ నాయక్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచులు చంద్రయ్య, రమేష్, ఈశ్వర్ నాయక్, వెంకటయ్య, లింగం గౌడ్,విజయ్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్ మూర్తి, రమేష్ ,సుధాకర్ రెడ్డి. మోహన్ రెడ్డి, యాదయ్య, రాజు, విజయ్ కుమార్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండోసారి ఎన్నికైన పి.జగదీశ్

**ఇబ్రహీంపట్నం,డిసెంబర్ 26(ప్రజాజ్యోతి):**

సిద్దిపేటలో జరిగిన 43వ రాష్ట్ర మహాసభల్లో ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండోసారి పయ్యంశెట్టి జగదీష్ బుధవారం రోజున నియమితులయ్యారు. ఈ సందర్భంగా జగదీశ్ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్య వ్యతిరేక విధానాలపై రాజి లేని పోరాటం చేస్తామన్నారు. విద్యార్థుల సమస్యలని పరిష్కరించాలని, ఈ సంవత్సరం 52 మంది గురుకుల విద్యార్థులు ప్రభుత్వం చేతగానితనం వల్ల అస్వస్థతకు గురైనారు, ఇకనైనా గురుకుల పాఠశాలలో నాణ్యమైనటువంటి భోజన వసతులు కల్పించేలా చర్యలు చేపట్టాలని,రెసిడెన్షియల్ విద్యార్థుల సమస్యలని పరిష్కరించాలని, వెంటనే విద్యార్థులు స్కాలర్షిప్లు విడుదల చేయాలని లేని యెడల విద్యార్థి ఉద్యమ్మాని నిర్మిస్తామని తెలియజేసారు. తన పై నమ్మకంతో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా రెండవసారి నియమించిన ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర శాఖకీ ధన్యవాదములు తెలియజేసారు.



# మానవ మనుగడే సిపిఐ పార్టీ సిద్ధాంతం






-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి
-ఎరుపు రంగు పులుముకున్న పెద్ద అంబర్ పేట్
-వర్షాన్ని సైతం లెక్క చేయక భారీగా తరలిన మహిళలు

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 26(ప్రజాజ్యోతి)**

భూమికోసం భుక్తి కోసం బానిస సంకెళ్ల విముక్తి కోసం దున్నేవాడికి భూమి దక్కాలని శ్రమకు తగ్గ ఫలితం లభించాలని మానవ మనుగడే సిద్ధాంతంగా ఆవిర్భవించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా గురువారం పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కేంద్రంలో సిపిఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అధ్యక్షత వహించగా కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి బహిరంగ సభకు విచ్చేసిన అశేష ప్రజానీకాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారల్ మార్క్స్ లెనిన్ నిజం సిద్ధాంతాల మీద చుక్కని నావ మాదిరిగా భారతదేశ గడ్డపై పేద ప్రజల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం కమ్యూనిస్టు పార్టీ కుటుంబంలో సభ్యులుగా ఉన్న మనందరికీ గర్వకారణం అన్నారు. అట్టడుగు ప్రజల జీవితాలు వెలుగులు నింపేందుకన్నారు. మార్క్స్ జర్మనీలో పార్టీ సిద్ధాంతాలు వ్రాస్తే వాటిని రష్యాలో ఆచరిస్తే రష్యాలు మొట్టమొదటిసారి కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. అంతరాలు లేని సమ సమాజం వర్గ రహిత సమాజం దోపిడి రహిత సమాజం వాటితోనే లోక కళ్యాణం సాధ్యమవుతుందన్నారు. మానవ కళ్యాణమే కమ్యూనిస్టు పార్టీ ప్రధాన సిద్ధాంతమని ఉద్ఘాటించారు. సిపిఐ పార్టీ స్థాపించిన నాడు 550 సంవత్సరాల పైబడి రాజు మరణిస్తే అతని వారసులు మాత్రమే తిరిగి రాజ్యాన్ని పాలించే వారిని రాచరిక వ్యవస్థ నడుస్తున్న ఆ సమయంలోనే దున్నేవాడికి భూమి దక్కాలని బానిస సంకెళ్ల నుండి విముక్తి పొందాలని రాచరిక వ్యవస్థ రూపుమాపాలని నినదించిన పార్టీ సిపిఐ అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, సిపిఐ జాతీయ నాయకులు కామ్రేడ్ పల్లా వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ, మాజీ శాసనసభ్యులు కొండిగారి రాములు, సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ తన పాటలతో శతాబ్ది ఉత్సవాలకు విచ్చేసిన సిపిఐ పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, సామిడి శేఖర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హర్సింగ్ నాయక్, మహిళా సమాఖ్య నాయకురాలు వట్టి నవనీత, కాటి అరుణ, వేణుగోపాల్ చారి, కేతరాజు నరసింహ, వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించేలా మహాసభలు

- సీపీఎం మండల కమిటీ సభ్యులు యంజె వినోద్
- మహాసభల జయప్రదానికి ఇంటింటా విస్తృత ప్రచారం
- ఈ నెల 28, 29న బహిరంగ సభకు తరలాలని పిలుపు

**యాచారం, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):**



ఈ నెల 28, 29న ఇబ్రహీంపట్నంలో జరగనున్న జిల్లా 10వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం మండల కమిటీ సభ్యులు యంజె వినోద్ కుమార్ అన్నారు. మహాసభల నిమిత్తమై చింతుల్లలో ఆ నాయకులు కరపత్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూనే విరాళాలను సేకరించారు. వినోద్ కుమార్ మాట్లాడుతూ మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించేలా ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఈ మహాసభలు జరగనున్నాయని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ఆర్థిక విధానాలతో అన్ని వర్గాల ప్రజలు సతమతమవుతున్నారని నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్యులు, పేదలు కొని, తినలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలన్నారు. వీటన్నిటి నేపథ్యంలో మహాసభలు జరగనున్నాయని అన్నారు. సిపిఎం పార్టీ నిరంతరం అన్ని వర్గాల ప్రజల కోసం పోరాడుతుందని ప్రజాస్వామ్యంలో లౌకికవాదం, సామాజిక న్యాయం కోసం అంకితభావంతో పని చేస్తుందని అన్నారు. జిల్లా మహాసభలు విజయవంతం కోసం ప్రజలు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి యం ఆర్ భగత్, సీనియర్ నాయకులు బుగ్గరాములు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ వాహనాలతో పొల్యూషన్ నివారణ బైక్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే

**తాండూరు డిసెంబర్ 26 ప్రజా జ్యోతి:**




తాండూరు పట్టణంలో ఏడిఎంఎస్ కంపెనీకి చెందిన ఎలక్ట్రానిక్ బైక్ షోరూం ను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం బైక్ షోరూం నిర్వాహకులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ బైకులతో పొల్యూషన్ కంట్రోల్ తో పాటు డబ్బులు కూడా ఆదా అవుతాయని చెప్పారు. పెట్రోల్ ధరలు అధికంగా పెరగడంతో పాటు ధ్వని కాలుష్యం కూడా బాగా పెరిగిపోతుంది అన్నారు. ప్రస్తుతం తాండూరులో అందుబాటులో ఉన్న ఎలక్ట్రానిక్ బైక్ల వాడకంతో పొల్యూషన్ కంట్రోల్ తో పాటు శబ్ద కాలుష్యం కూడా తగ్గుతుంది అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రంపల్లి రాందాస్, పట్టణ అధ్యక్షుడు అభిబ్ లాల, కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, రాము, బండి లక్ష్మయ్య, నారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు.

# విజయ తీరాలకు చేరువ చేసేవి పట్టుదల, సాధన

- సిఐ లిక్కి కృష్ణంరాజు
- వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానం
- విద్యార్థుల ఉన్నత ఆలోచనలవల్లే సమాజ చైతన్యం
- క్రీడల్లో గెలుపోటములు సహజంగా స్వీకరించాలి
- క్రీడల వల్లే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం



**యాచారం, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):**

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమి ఎదురైనప్పుడు ఆ ఓటమి నుండి పాఠాలను నేర్చుకుని నిరాశ చెందకుండా మరోసారి గెలవడానికి ప్రయత్న సంకల్పాన్ని కూడగట్టుకోవాలని సిఐ కృష్ణంరాజు అన్నారు. ఆకులమైలారంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ సీజన్ -1 లో హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ సిఐ లిక్కి కృష్ణంరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలైన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఆటలు శారీరక దృఢత్వాన్ని మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి అని అన్నారు. ప్రాముఖ్యంగా విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండాలని అన్నారు. ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేలా నిరంతరం ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని ఉన్నతమైన విద్యార్థుల ఆలోచన విధానాల వల్లే చైతన్యవంతమైన సమాజాన్ని నిర్మించగలుగుతారని అన్నారు. ఏ రంగంలోనైనా పట్టుదల, సాధనయే విజయతీరాలకు చేరువ చేస్తాయని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం క్రీడల వల్లే సాధ్యమవుతుందని క్రీడలు మానసిక ఉల్లాసం, శరీర సౌష్టవాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై తేజంరెడ్డి, సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న మరో ద్విచక్ర వాహనం

- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**యాచారం, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):**

రోడ్డు ప్రమాదానికి గురైన ఓ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. సార్లరావులపల్లిలో ఈ రోడ్డు ప్రమాద ఘటన చోటు చేసుకుంది. హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ సిఐ లిక్కి కృష్ణంరాజు తెలిపిన వివరాల మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊట్లపల్లికి చెందిన గుంపెన యాదగిరి వయస్సు (25). ఈనెల 25న యాదగిరి తన ద్విచక్ర వాహనంపై కటికపల్లి గ్రామానికి వెళుతున్నాడు. ఈ క్రమంలో యాదగిరి సార్లరావులపల్లి దాటాక ప్రమాదవశాత్తు ఎదురుగా వస్తున్న మరొక ద్విచక్ర వాహనం యాదగిరి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో యాదగిరి తలకు బలమైన గాయాలవ్వడంతో వెంటనే చికిత్స కోసం నగరంలోని ఓవైసీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న యాదగిరి గురువారం మృతి చెందినట్లు సిఐ పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నమని పేర్కొన్నారు.

## వేం నరేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొత్తకుర్మ శివకుమార్



అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 26( ప్రజాజ్యోతి )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు, ముఖ్యమంత్రి ప్రజా వ్యవహారాల బాధ్యుడు వేం నరేందర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొత్త కుర్మ శివకుమార్ ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వరి కొనుగోలు కేంద్రం విజయవంతంగా పూర్తి





బషీరాబాద్ డిసెంబర్ 26 ప్రజా జ్యోతి

ఎమ్మెల్యేను, సొసైటీ వైస్ చైర్మన్ ను మాజీ ఎంపీపీని ఘనంగా సన్మానించిన గ్రామసంఘం మండల మహిళ సమైక్య అధ్యక్షులు బషీరాబాద్ మండలంలో కాశీంపూర్ గ్రామ సంఘం ద్వారా వరి కొనుగోలు కేంద్రం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్, కమిటీ సభ్యుల సహకారంతో వడ్ల కొనుగోలు కేంద్రం విజయ వంతంగా పూర్తి కావడంతో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ను, గురువారం రోజు కాశీంపూర్ గ్రామ సంఘం అధ్యక్షురాలు, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు మంగమ్మ, సీసీ రాములు,నర్సమ్మ, గ్రామ సంఘం ఓబీలు అరుణమ్మ, పద్మమ్మ, బాలమ్మ శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేకు, సొసైటీ వైస్ చైర్మన్ కి, మాజీ ఎంపీపీకి ,ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఎక్కాయి,కాశీంపూర్ కందుల కొనుగోలు కేంద్రం కూడా ఐకెపి సంఘాలకు ఇప్పించాలని కోరారు, ఇట్టి విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ ఉద్యమ నాయకుడు శ్రీనివాస్ ను అరెస్టు చేయడం సిగ్గుచేటు

- ఉమ్మడి దౌల్తాబాద్ మండల సీనియర్ నాయకులు వీర నగర్ గ్రామ అధ్యక్షులు ఉప్పరి స్వామి

రాయపోల్ డిసెంబర్ 26 ప్రజా జ్యోతి

తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి సమైక్యాంధ్రుల పాలనలో ఎన్నో కేసులను ఎదుర్కొని అలుపెరుగని పోరాటం చేసిన పేద బడుగు బలహీన వర్గాల నేత, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని, ఇది కాంగ్రెస్ పార్టీ అరాచక పాలనకు నిదర్శనమని దౌల్తాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీర నగర్ గ్రామ అధ్యక్షులు ఉప్పరిస్వామి అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆర్ గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆర్ గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చలేక డైవర్షన్ రాజకీయాలు చేస్తూ, పది రోజులకు ఒకరిని అరెస్టు చేస్తున్నారే తప్ప ప్రజల కోసం చేసిందేమీ లేదనీ ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణానికి సైతం తెగించి పోరాడిన నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అని అలాంటి వ్యక్తిని అక్రమ కేసులతో అరెస్టు చేసే భయపడే వ్యక్తిత్వం ఆయనది కాదని, కెసిఆర్ అప్పగించిన ఏ పని అయినా సమర్థవంతంగా నిర్వహించడంలో శ్రీనివాస్ ముందుంటారనీ, ఓర్వలేకనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించి అక్రమంగా అరెస్టులు చేస్తోందని ఉప్పర్ స్వామి అన్నారు. ఇకనైనా అక్రమ కేసులతో



నాయకులను అరెస్టు చేయడం మానేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేకుంటే ప్రజాస్వామ్యంలో ప్రజలతో శిక్ష తప్పదని హెచ్చరించారు.

## నాటు సారా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

- నాలుగు లీటర్ల నాటు సారా స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ సీఐ

తాండూరు డిసెంబర్ 26 ప్రజాజ్యోతి:

వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం ఊరేంటి తండా వద్ద నాటు సారధి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను తాండూర్ ఎక్సైజ్ శాఖ పోలీసులు పట్టుకున్నారు. ఎక్సైజ్ సీఐ బాలగంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం ఊరేంటి తాండా తో పాటు ఇతర ప్రాంతాలలో నాటు సారా విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు వికారాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయభాస్కర్ ఆదేశాల మేరకు గురువారం రోజు పెద్దేముల్ మండలం ఊరేంటితాండ గ్రామ శివారులో గల వాటర్ ట్యాంక్ దగ్గర రూట్ వాచ్ నిర్వహించగా రాంసింగ్ తాండ నుండి ఊరేంటితాండ వైపు హీరో హోండా స్ప్లెండర్ బైక్ నంబర్ ఏపీ 09బీసీ 8240 పైన ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా వస్తుండగా వారిని ఆపి, పరిశీలించగా, వాహనం పై ఒక సంచిలో రెండు ప్లాస్టిక్ బాటల్ లో కలిపి నాలుగు లీటర్ల గుడంబా(సారా)ను తరలిస్తున్నట్లు గుర్తించామని వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న ఎక్సైజ్ శాఖ పోలీసులు నాటు సార బాటిల్స్ స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఇట్టి వ్యక్తులు కర్ణాటక రాష్ట్రము



కుంచారం నుండి బెల్లము కొద్ది కొద్దిగా తెచ్చి రాంసింగ్ తాండలో నిలువ చేసుకుని తదుపరి గుడంబా( సారాయి) తయారుచేసి ఊరేంటి తాండలో అమ్ముతామని నిందితులే ఒప్పుకున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. నిందితులలో రాంసింగ్ తాండకు చెందిన రాథోడ్ రవి, చవాన్ సోని భాయిల ను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. తనిఖీ కార్యక్రమంలో తాండూర్ ఎక్సైజ్ శాఖ ఎస్సై ఎండీ నిజామోద్దీన్ ఈసీ లు రవి కిషోర్, రాజేందర్, మహేష్, రమేష్ ఇతర సిబ్బంది ఉన్నట్లు తెలిపారు.

## నూతన మండలాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయం

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

బొంరాస్ పేట్ డిసెంబర్ 26 ప్రజాజ్యోతి :

దుద్యాల్ నూతన మండలం గా ఏర్పడిన తర్వాత మండల స్థాయిలో ఉండాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు సౌకర్యాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించి మండల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుంది అందులో భాగంగానే గురువారం రోజు రాష్ట్ర పోలీసు హౌసింగ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతి రెడ్డి ఇరువురు ..సత్యనారాయణ,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ,నారాయణ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, మరియూ అధికారులతో కలిసి వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా 8 కోట్ల 80 లక్షల వ్యయంతో దుద్యాల మండల సమీకృత భవన నిర్మాణానికి శంకుస్థాపన, హకీం పేటలో 78 లక్షల వ్యయంతో సమీకృత పాఠశాల, జూనియర్ కాలేజ్, ఐటీఐ కు సంబంధించిన భూమికి ప్రహరీ గోడ నిర్మాణానికి, 7 కోట్ల సిఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న ఉన్నత



పాఠశాల, కళాశాల భవనానికి శంకుస్థాపనతో పాటు హస్నాబాద్ జిల్లా పరిషత్ నూతన భవనానికి శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా తాత్కాలిక భవనంలో దుద్యాల పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవంతో పాటు హకీంపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి లు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో భిక్కనూరు ఎస్సై మృతి





**- బంధుమిత్రుల అశ్రు నయనాల మధ్య కొల్చారంలో అంత్యక్రియలు**

**మెదక్ జిల్లా ప్రతినిధి , డిసెంబర్ 26 :( ప్రజాజ్యోతి )**

కామారెడ్డి జిల్లా భిక్కనూరు ఎస్సైగా పనిచేస్తున్న మెదక్ జిల్లా కొల్చారం గ్రామ వాస్తవ్యులు సాతెల్లి సాయికుమార్ (33) మృతదేహం ఎల్లారెడ్డి పెద్ద చెరువులో గురువారం తెల్లవారుజామున లభ్యం అయింది. దీంతో మెదక్ జిల్లాలోని అతని స్వగ్రామమైన కొల్చారంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అతని మృతిపై కుటుంబీకులు, గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం మవుతున్నాయి. అందరితో కలుపుగోలుగా ఉండే సాయికుమార్ కొల్చారం లోని సంఘమిత్ర యువజన సంఘం లో చురుకైన సభ్యుడిగా తోటి స్నేహితులతో పాటు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేవాడు. చిన్నప్పటి నుంచి కష్టపడే తత్వం ఉన్న అతడు... అతని బాబాయ్ లక్ష్మీనారాయణ ను స్ఫూర్తిగా తీసుకొని పోలీస్ శాఖలో ఎస్సైగా ఎంపికై అంకితభావంతో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఇదిలా ఉండగా కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి చెరువులో బుధవారం రాత్రి నుంచి పోలీసులు తీవ్ర గాలింపు చర్యలు చేపట్టగా బిబిపేట పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న శృతి, మరో ప్రైవేటు ఉద్యోగి నిఖిల్ మృతదేహాలతో పాటు భిక్కనూర్ ఎస్సై సాయికుమార్ మృతదేహం బయట పడడంతో వీరి మృతి వెనుక అనుమానాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా సాయికుమార్ అంత్యక్రియలు గురువారం సాయంత్రం కొల్చారంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల అశ్రునయనాల మధ్య జరిగాయి. అతని అంత్యక్రియలకు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి హాజరై పుష్పాంజలి ఘటించారు. అలాగే అతని కుటుంబ సభ్యులను ఓదార్చారు. మెదక్, కామారెడ్డి, సిద్దిపేట, నిజామాబాద్ జిల్లాలకు చెందిన పలువురు పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. మృతుడు సాయి కుమార్ కు భార్య లక్ష్మి ,కొడుకు రేయాన్ష్, తల్లి శంకరమ్మ, తండ్రి అంజయ్య లు ఉన్నారు.

# పరిగిలో ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- త్యాగాల చరిత్ర, పోరాటాల చరిత్ర ఎర్రజెండాది**
**- భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం చారిత్రక సాయుధ పోరాటం**
**- భారత కమ్యూనిస్టు పార్టీకి నూరు వసంతాలు**
**- లాల్ జెండాకు రెడ్ సెల్యూట్ - సిపిఐ పరిగి డివిజన్ కార్యదర్శి పీర్ మహ్మద్**



**పరిగి, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):**

భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) 100వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సిపిఐ పార్టీ జెండాను పరిగి పట్టణ కేంద్రంలో ఎగురవేశారు. ఈ సందర్భంగా సిపిఐ పరిగి డివిజన్ కార్యదర్శి పీర్ మహ్మద్, వ్యవసాయ కార్మిక సంఘం బికేయంయు జిల్లా కార్యదర్శి ఎం.వెంకటేష్ మాట్లాడుతూ పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 30వ తేదీన నల్లగొండ జిల్లాలో జరిగే పార్టీ ఆవిర్భావ ప్రారంభోత్సవ బహిరంగ సభ ర్యాలీని జయప్రదం చేయగలరని కోరారు. త్యాగాల చరిత్ర పోరాటాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ జెండా పట్టుకొని నిరంతరం పేద ప్రజల పక్షాన పోరాడతామని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడేది కేవలం సిపిఐ జెండా మాత్రమేనని అట్లాంటి ఎర్రజెండా వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం అందులో అనేక త్యాగదనులతో నిండిన వారసత్వాన్ని పోరాటాన్ని పునికిపుచ్చుకొని ముందుకు నడవాలని ఓట్లు సీట్లు ఎత్తుల చిత్తుల ప్రలోభాలకు ద్వేషాలకు అతీతంగా కుల మతాలకు ప్రాంతాలకు అతీతంగా పోరాడేది పోరాడుతున్నది కేవలం సిపిఐ మాత్రమేనని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జంగయ్య, యాదయ్య, రాంచంద్రయ్య, బస్సప్ప, రాములు, మల్లేష్, యాదగిరి, రామయ్య, శేఖర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 26:**

అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం తిమ్మాపురం గ్రామ రవి ఆహ్వానం మేరకు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్.సోమనాద్రి. బుధవారంరోజు ఆలంపూర్ తిమ్మాపురం గ్రామంలో క్రిస్మస్ వేడుకలకు హాజరై.ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. అనంతరం క్రైస్తవ సోదరులుతో కలిసి కేక్ కటింగ్ చేసిన అనంతరం వారుమాట్లాడుతూ.. క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండుగ శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ వెంకటేష్.తిమ్మాపురం మాజీ సర్పంచ్ శివుడు. తిమ్మాపూర్ మాజీ ఎంపీటీసీ నగేష్.మంద యోహాను.పబుల్ రాజు,కె.బీచుపల్లి,మెస్త్రి బీసన్న పార్టీ నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కక్షపూరిత చర్యలు మానుకోవాలి

**- మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి,**
**- మాజీ జెడ్పి కోఆప్షన్ మెంబర్ మన్సూర్,**



**శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 26:**

తెలంగాణ ఉద్యమ నాయకులు మాజీ ఎస్సీ,ఎస్టీ,కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ను గురువారం ఉదయం అరెస్ట్ చేసి మాసబ్ ట్యాంక్ పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది,అక్కడికి వెళ్లి శ్రీనివాస్ ను పరామర్శించిన మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్,మాజీ వైస్ ఎం పి పి రమాకాంత్ రెడ్డి,ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ,, కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని అందులో భాగంగానే ఎర్రోళ్ల శ్రీనివాస్ ను అక్రమంగా అరెస్టు చేసిందని వారు ఆరోపించారు,ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూత చర్యలు మానుకోవాలని వారు సూచించారు, న్యాయపరంగానే ప్రభుత్వంతో కొట్లాడుతామని వారి సందర్భంగా అన్నారు,

# శ్రీ శ్రీ శ్రీ బూలక్ష్మమ్మ వారి విగ్రహ ప్రతిష్టాపన

**- పాల్గొన్న ఎమ్మెల్యే కె. మాణిక్ రావు**



**జహీరాబాద్, డిసెంబర్ 26( ప్రజా జ్యోతి న్యూస్)**

ఝరాసంగం మండలం కొల్లుర్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ బూలక్ష్మమ్మ వారి విగ్రహ ప్రతిష్టాపన అమ్మవారికి బోనాల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని అమ్మ వారికి పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన శాసన సభ్యులు కోనింటీ మాణిక్ రావు, ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మాజి మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, గ్రామ మాజి సర్పంచ్ బస్వరాజ్ పాటిల్, మాజి సర్పంచ్ లు పరమేష్, కిషన్, నాయకులు డాక్టర్. నాగరాజ్, కొల్లూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సిములు, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.